తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 07 మార్చి 2025 | పేజీలు-18

## అక్రమ రేషన్ బియ్యం దందా



ఖిల్లా ఘనపూర్‌లో అక్రమ రేషన్ బియ్యంను సిసిఎస్ పోలీస్ అధికారులు పట్టుకున్నారు. ఖిల్లా ఘనపూర్ మండలం సోలిపూర్ గ్రామంలో సింధు రైస్ మిల్లు యజమాని జిల్లాలో అక్రమ దందా చేస్తూ.. జిల్లా అధికారులను సంతృప్తి పరుస్తూ తప్పించుకుంటున్నాడు.

# వ్యూహాల్లో కిషన్

## మండలి ఎన్నికల్లో స్వీప్...



ఎవరైనా గట్టిగా కొడతారు.. లేకపోతే గురి చూసి కొడతారు.. ఈయనేంట్రా పద్దతిగా అంటు కట్టినట్లుగా కొట్టాడు" అని ఓ సినిమాలో డైలాగ్ ఉంటుంది. ఇది ప్రస్తుత తెలంగాణ రాజకీయాలలో  తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సరిగ్గా సరిపోతుంది. తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు బీజేపీ గెల్చుకుంది. అభ్యర్థుల ఎంపిక నుంచి.. పోలింగ్ లో ఓట్లు వేయించుకునే వ్యూహం వరకూ తనదైన వ్యూహాలతో నడిపించిన కిషన్ రెడ్డి సైలెంట్ గా కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బకొట్టారు. అధికారంలో ఉన్న  పార్టీ నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీని గెలుచుకోవడం అంటే చిన్న విషయం కాదు. కానీ ఉత్తర తెలంగాణలోని నాలుగు జిల్లాల్లో బీజేపీని బలోపేతం చేయడమే కాదు... సానుభూతి పరుల్ని ఓటర్లుగా మార్చే వ్యూహంలో కిషన్ రెడ్డి తనదైన నాయకత్వాన్ని చూపించారు.

**హైదరాబాద్**

తెలంగాణలో బీజేపీకి ప్రజల మద్దతు పూర్తి స్థాయిలో లభిస్తోందని దాన్ని ఓట్లుగా మార్చుకునే మెకానిజాన్ని కిషన్ రెడ్డి ఓ ప్లాన్ ప్రకారం ఏర్పాటు చేసుకుంటూ పోయారు. ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తాయని తెలిసిన వెంటనే.. కార్యాచరణ ప్రారంభించారు. పట్టభద్రుల నియోజకవర్గం నాలుగు ఉత్తర తెలంగాణ ఉమ్మడి జిల్లాల్లో ఉంటుంది. అంటే టీచర్స్ నియోజవర్గాలు రెండింటిని కలుపుకుంటే 13 జిల్లా, 42 అసెంబ్లీ స్థానాలు, 270 మండలాలు, ఆరు లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో ఈ ఎన్నికలు జరిగాయి. అన్ని చోట్లా ప్రతి గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్‌ను చేరేలా పకడ్బందీ ప్రచార ప్రణాళికను .. ప్రతి ఒక్క ఓటర్‌ను మూడు, నాలుగు సార్లు కలిసేలా - మిగతా2లో

## పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ



మద్దూరు మండల కేంద్రంలో సుమారు 30 కోట్ల నిధులతో గురుకుల పాఠశాల నూతన భవన నిర్మాణానికి గురువారం రోజు కొడంగల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి మరియు కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి భూమి పూజ నిర్వహించారు.

## మైనింగ్ రంగంలో మహిళా సాధికారత

### సముచిత ప్రాధాన్యం, నాయకత్వానికి పెద్దపీట

అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముందస్తు వేడుకల్లో భాగంగా "మైనింగ్ రంగంలో మహిళల పాత్ర" అనే కార్యక్రమాన్ని సీఐఎల్ సహకారంతో గనుల మంత్రిత్వ శాఖ విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి, ఆ శాఖ సహాయ మంత్రి శ్రీ సతీష్ చంద్ర దూబే, తెలంగాణ - మిగతా2లో



# వ్యూహాల్లో కిషన్...

-మొదటిపేజీ తరువాయి

ఓ వ్యవస్థను ఏర్పాటు చేసి కిషన్ రెడ్డి ప్రచారం చేశారు. ఈ వ్యూహాన్ని కాంగ్రెస్ అర్థం చేసుకోలేకపోయింది.. చేధించలేకపోయిందని.. ఫలితాలను బట్టి అర్థమవుతోంది. టీచర్స్ నియోజకవర్గంలో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కొమురయ్య గెలిచారు. పట్టబద్రుల నియోజకవర్గంలో అత్యంత హోరాహోరీగా జరిగినా ఓట్లు చీల్చే వ్యూహాలను కాంగ్రెస్ పార్టీ పాటించినా బీజేపీ విజయాన్ని ఆపలేకపోయారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మరోసారి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డికి .. ఆ ఎన్నికలను ఎదుర్కొనే విషయంలో సమయం సరిపోలేదు. ఓ వైపు కేంద్ర మంత్రిగా ఈశాన్య రాష్ట్రాల గురించి పట్టించుకుంటూనే తెలంగాణలో ఎన్నికలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అయిపప్పటికీ.. పార్టీ ఒక్క అసెంబ్లీ స్థానం నుంచి ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు చేరింది. ఓటు బ్యాంక్ 14 శాతానికి చేరింది. అంతకు ముందు ఈ ఓటు బ్యాంక్ ఆరు శాతం వరకే ఉండేది. ఈ ఉత్సాహంతో కిషన్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలపై గురి పెట్టారు. ఐదు నెలల్లోనే పార్టీని ఆయన బలోపేతం చేశారు. మోదీ చరిష్మాను ఉపయోగించుకుని .. లోక్ సభ ఎన్నికల్లో గరిష్టంగా సీట్లు తీసుకురావడంలో సక్సెస్ అయ్యారు. ఎనిమిది పార్లమెంట్ సీట్లలో బీజేపీ తిరుగులేని విజయం సాధించింది. రెండు, మూడు చోట్ల మినహా అన్ని చోట్ల రెండో స్థానంలో నిలిచింది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంక్ 35 శాతానికి పెరిగింది. అంటే అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఉంది. లోక్ సభ ఎన్నికల్లో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వచ్చిన మెజార్టీలు చూస్తే.. 40 స్థానాల్లో బీజేపీ ఆధిక్యం లభించింది. ఆ తర్వాత ఇక వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది. భారతీయ జనతా పార్టీలో కింది స్థాయి నుంచి ఎదిగిన నేత కిషన్ రెడ్డి. ఆయనకు పార్టీ భావజాలంపై, విధానాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంటుంది. ఏ మాత్రం పార్టీ లైన్ దాటరు. ఇప్పటి వరకూ ఆయన వివాదాస్పదంగా చేసిన ఒక్క ప్రకటన ఉండదు. అలాగని పార్టీ విధానాలను బలంగా చెప్పలేదన్న అభిప్రాయం కూడా ఉండదు. బీజేపీ ఐడియాలజీని ఎంత బలంగా చెబుతారంటే..ఆయన మాటల్ని ఎవరూ వివాదాస్పదం చేయలేరు. అలాంటి రాజకీయంతోనే బీజేపీని బలోపేతం చేస్తూ వస్తున్నారు. ఇతర నేతలపై పరుషంగా మాట్లాడితేనో.. తిట్లందుకుంటేనో వార్తల్లో ఉంటామని.. దాని వల్ల పార్టీకి నష్టం జరుగుతుంది. అందుకే ఎప్పుడు అలాంటి రాజకీయం చేయరు. కానీ రాజకీయంగా ఎప్పుడూ పార్టీ విధానాలు, భావజాలం విషయంలో రాజీపడరు. తెలంగాణ బీజేపీకి అలాంటి పునాదులు వేసిన కిషన్ రెడ్డి .. ఇప్పుడు విజయాల పరంపరంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడంలో కిషన్ రెడ్డి స్టైల్ ను జాతీయ నాయకత్వాన్ని కూడా ఆకర్షించింది. అందుకే పార్టీ పరంగా అయినా పాలన పరంగా అయినా కీలకమైన బాధ్యతల్ని అప్పగిస్తూ వస్తున్నారు. మొదటగా కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ చేశారు కానీ కొద్ది కాలానికే ఆయనకు కేబినెట్ మంత్రిగా ప్రమోషన్ లభించింది. ఐదుగురు సహాయ మంత్రులు కిషన్ రెడ్డి శాఖలను చూసేందుకు ఉండేవారు. వెంటనే మరోసారి మోదీ కేబినెట్ లో చోటు దక్కించుకున్నారు. కిషన్ రెడ్డి పనితీరుపై నమ్మకంతోనే కేంద్రమంత్రిగా ఉంటూనే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కూడా కొనసాగించారు. మామూలుగా అయితే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే.. పార్టీ పరమైన బాధ్యతల నుంచి విముక్తి చేస్తారు. రెండింటికి న్యాయం చేయలేరని అనుకుంటారు. కానీ కిషన్ రెడ్డి పనితీరుపై కేంద్ర పెద్దలకు ఉన్న నమ్మకం వల్ల ఆయనను కొనసాగించారు. గతంలో అమిత్ షా మాత్రమే జాతీయ అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా కొనసాగారు. ప్రధాని మోదీతో కలిసి కింది స్థాయి నుంచి కలిసి పని చేశారు కిషన్ రెడ్డి. ఆయన నిజాయితీ, కష్టపడే తర్వాత మోదీకి బాగా తెలుసు. జాతీయ నాయకత్వం మద్దతుతో కిషన్ రెడ్డి తెలంగాణలో బీజేపీని బలోపేతం చేస్తున్నారు. కిషన్ రెడ్డి దశాబ్దాల రాజకీయంలో అధికారంలో పదవులు చేపట్టింది చాలా తక్కువ. పార్టీ కార్యకర్త, పార్టీ నేతగానే ఎక్కువగా పని చేస్తూ వచ్చారు. తెలంగాణలో పార్టీ బలోపేతం వెనుక కిషన్ రెడ్డి వేసిన పునాదులే కీలకం. ఇప్పుడు ఆయనే తెలంగాణలో బీజేపీని అజేయశక్తిగా మారుస్తున్నారు. ఇప్పటికిప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే.. బీజేపీదే విజయం అన్నంతగా తెచ్చారు. ఇప్పుడు బీజేపీ ఎదురుచూస్తోంది.. పోరాడుతోంది.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసమే. ఈ విజయం వెనుక కిషన్ రెడ్డి ముద్ర చాలా బలంగా కనిపిస్తుంది. అందులో సందేహం ఉండదు.

## మైనింగ్ రంగంలో మహిళా సాధికారత: సముచిత ప్రాధాన్యం, నాయకత్వానికి పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి పాల్గొన్నారు. మైనింగ్ పరిశ్రమల్లో మహిళలు కీలక పాత్ర పోషించేలా చూసే విషయంలో తమ నిబద్ధతను వారు వ్యక్తం చేశారు.

జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. గనుల తవ్వకం రంగంలో సాధికారత, పురోగతికి ప్రతీకగా జ్యోతి ప్రజ్వలన చేయాల్సిందిగా కార్యక్రమానికి హాజరైన మహిళలను మంత్రులు ఆహ్వానించారు. అనంతరం మైనింగ్ రంగానికి విశేష సేవలందించిన 46 మంది నిపుణులను కేంద్ర మంత్రులు, తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సన్మానించారు. ఈ రంగంలో అడ్డంకులను అధిగమించి, పరిశ్రమలను పురోగతిలో నడిపించినందుకు ఐబీఎం, టాటా, జీఎస్ఐ, అదానీ, వేదాంత వంటి ప్రముఖ సంస్థలతో పాటు 10కి పైగా ప్రైవేటు కంపెనీలు, ఎన్‌జీఓలు, పలు పీఎస్‌యూలకు చెందిన మహిళలను ఈ సందర్భంగా గౌరవించారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన మైనింగ్ విభాగాల మహిళా అధిపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది గనుల తవ్వకం రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి చేస్తున్న సహకార చర్యలను ప్రతిబింబిస్తోంది.

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ మైనింగ్ రంగంలో మహిళల ప్రాముఖ్యత గురించి ప్రధానంగా ప్రస్తావించారు. ఈ రంగంలో మహిళల విలువైన సహకారాలను గుర్తిస్తున్నట్లు తెలిపిన ఆయన పురుషాధిక్య పరిశ్రమలో సమాన అవకాశాలను సృష్టించడానికి మరిన్ని చర్యలు తీసుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. లింగ వైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి, మైనింగ్‌లో మహిళా నిపుణులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సతీష్ చంద్ర దూబే వివరించారు. గనుల తవ్వకం సహా అన్ని రంగాల్లో మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తెలిపారు.

**మైనింగ్ రంగంలో మహిళా సాధికారత: నిపుణుల చర్చ**




ఈ కార్యక్రమంలో భాగంగా పరిశ్రమలోని అన్ని విభాగాలకు చెందిన నిపుణులతో రెండు బృంద చర్చలను కూడా నిర్వహించారు. మైనింగ్ రంగంలో మహిళా సాధికారతకు సంబంధించిన సవాళ్లు, వ్యూహాలపై తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు.

**నిపుణుల చర్చ %×%: మైనింగ్ లో సమ్మిళితత్వంపై మహిళల దృక్పథం %-% సవాళ్లు, ముందుకు తీసుకెళ్లే మార్గాలు**

మైనింగ్ రంగంలో మహిళలు ఎదుర్కొంటున్న అవరోధాలతోపాటు సమ్మిళితత్వాన్ని ఏ విధంగా ప్రోత్సహించవచ్చన్న అంశాలపై ఇందులో చర్చించారు. ఈ చర్చకు అనుసంధానకర్తగా జేఎస్, ఎఫ్ఏ శ్రీ నిరుపమ్ కొట్రు వ్యవహరించారు. మైనింగ్ రంగంలో మహిళల క్రియాశీల భాగస్వామ్యం, వారి నేతృత్వానికి అవకాశం కల్పించేలా నిర్మాణాత్మక, సాంస్కృతిక మార్పుల ఆవశ్యకత దిశగా ఆయన చర్చను ముందుకు నడిపారు. చర్చలో పాల్గొన్న నిపుణులు తమ వ్యక్తిగత ప్రస్థానానికి సంబంధించి ముఖ్యమైన అంశాలను వివరించడంతోపాటు.. మరింత సమగ్రమైన, సహాయక వాతావరణాన్ని సృష్టించేందుకు ఆచరణాత్మక పరిష్కారాలను సూచించారు.

**నిపుణుల చర్చ %××%: గని రంగంలో మహిళా సాధికారత %-% సమ్మిళితత్వం, ఆవశ్యకత, మార్గం, కొనసాగింపు**

మహిళలను సాధికారులను చేయడంతోపాటు మైనింగ్ రంగాన్ని మరింత సమ్మిళితం చేయడానికి అవసరమైన చర్యలపై నిపుణులతో కూడిన రెండో బృందం ప్రధానంగా దృష్టి సారించింది. ఈ చర్చకు అనుసంధానకర్తగా జేఎస్ (ఎఫ్ఎంఎన్) శ్రీమతి ఫరీదా ఎం. నాయక్ వ్యవహరించారు. లింగపరమైన అవరోధాలను బద్దలు కొట్టడానికి, ఈ రంగంలో మహిళలకు సమాన అవకాశాలు లభించేలా చేయడానికి అవసరమైన మార్గాలను ఇందులో చర్చించారు. ఎప్పటికప్పుడు మహిళలకు సమాన అవకాశాలను అందించి ఈ రంగంలో వారు ముందుకు నడిచేలా చేయడంలో మార్గదర్శకత్వం, నాయకత్వం, విధానపరమైన కార్యక్రమాల ప్రాధాన్యాన్ని నిపుణులు చర్చించారు.

ఈ రంగంలో మహిళలు ప్రాతినిధ్యం వహించడం మాత్రమే కాకుండా, సాధికారతను కూడా సాధించి ఉన్నతంగా ఎదగడం కోసం సమష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఈ రెండు చర్చల్లోనూ నిపుణులు స్పష్టం చేశారు. మార్గనిర్దేశాన్ని, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడం నుంచి సహాయక విధానాలను అమలు చేయడం వరకు.. మైనింగ్ రంగంలో మహిళలకు సమానావకాశాలను కల్పించడంలో ఉమ్మడి నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది.

మైనింగ్ రంగంలో నారీ శక్తి అస్తిత్వం పెరుగుతోందనడానికి వారి విజయాలే నిదర్శనం. భవిష్యత్తు తరాల్లో స్ఫూర్తిని నింపి ముందుకు నడిచేలా అవి ప్రోత్సాహాన్నిస్తాయి. అవకాశాలను కల్పించి, మైనింగ్ రంగంలో మహిళలకు వారి అభ్యున్నతికి, విజయాలకు భరోసానివ్వడంలో ప్రభుత్వ, పరిశ్రమల కృతనిశ్చయాన్ని ఈ కార్యక్రమం పునరుద్ఘాటించింది. సాధికారత, సమ్మిళితత్వం, నాయకత్వాల ప్రాధాన్యాన్ని ప్రముఖంగా పేర్కొనడం ద్వారా.. మైనింగ్ పరిశ్రమ నిరంతర పురోగతి, విజయాల్లో మహిళల పాత్ర అత్యావశ్యకమని ఈ చర్చలు ప్రభావవంతంగా చాటాయి.

# డబుల్ రోడ్డు నిర్మాణ పనుల్లో ఆలస్యంపై వేంకటేశ్వరపల్లి గ్రామస్తుల నిరసన

**కోహెడ, మార్చి 06 (ప్రజా జ్యోతి):**

కోహెడ క్రాసింగ్ నుండి కోహెడ సబ్ స్టేషన్ వరకు జరుగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనుల్లో ఆలస్యంపై వేంకటేశ్వరపల్లి గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. నిర్మాణం నత్తనడకన సాగడం, దుమ్ము, కంకర రాళ్లతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించి, పనులను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్తుడు కంది సతీష్ రెడ్డి మాట్లాడుతూ, రెండు మూడు నెలలుగా కంకర పోసి వదిలేయడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కాంట్రాక్టర్ తక్షణమే తారు రోడ్డు వేసి ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. ఇంటర్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా మినహాయింపు ఇచ్చి నిరసన తెలియజేశామని, మరల రోడ్డు పై బైఠాయించే పరిస్థితి రాకుండా పనులను త్వరగా పూర్తి



చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అనుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, దానబోయిన శరత్, పందుగ సంజీవ్, గుజ్జా శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్ గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ

**- పాల్గొన్న కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ  ఇన్చార్జి తిరుపతిరెడ్డి**
**- సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు**
**- అభివృద్ధిలో దూసుకుపోతున్న మద్దూర్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి06:**

మద్దూరు మండల కేంద్రంలో సుమారు 30 కోట్ల నిధులతో గురుకుల పాఠశాల నూతన భవన నిర్మాణానికి గురువారం రోజు కొడంగల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి మరియు కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గురుకుల పాఠశాల మంజూరు కావడంతో మండలంలోని చదువు కుంటున్న విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. అలాగే మద్దూర్ ముఖ్యమంత్రి నియోజకవర్గం కావడం వల్ల మద్దూరు మండలం పై ప్రత్యేక దృష్టి సారించి పలు అభివృద్ధి పనులు అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోవడానికి సహకరిస్తున్నారు. అనంతరం రోడ్డు దగ్గరలో నరసింహస్వామి దేవాలయానికి భూమి పూజ చేశారు. రాష్ట్ర



ప్రభుత్వం నిరుపేద కుటుంబాల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది అన్నారు. గురుకులాలు మోడల్ స్కూల్ వంటి కోసం ఎన్ని కోట్ల రూపాయలైనా ఖర్చు చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ తాసిల్దార్ మహేష్ కుమార్ గౌడ్,ఎంపీడీవో నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు, కోస్గి వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు,మాజీ ఎంపీపీ సంజీవ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరేష్ గౌడ్, సి.చంద్రప్ప, పెద్ద మల్లికార్జున్ ,చిన్న మల్లికార్జున్, రమేష్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల అనుమతులు లేని జలాశయం సర్వేలు ఆపాలి

**- ఏజెన్సీ ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో గ్రామసభ తీర్మానం లేకుండా ఎలాంటి ప్రాజెక్టులు చేపట్టరాదు**
**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం శంకర్ నాయక్**

**నాగర్ కర్నూల్ మార్చ్ 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని బలుమూరు గ్రామం వద్ద నిర్మాణం చేస్తున్న ఉమామహేశ్వర రిజర్వాయర్ గ్రామ రైతులు భూములు కోల్పోతున్న రైతుల అనుమతి లేకుండానే సర్వేలు చేయడం సరైనది కాదని ఏజెన్సీ ప్రాంతంలో ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియా, పిశా చట్టాన్ని పరిగణలోకి తీసుకొని గ్రామసభ నిర్వహించి తీర్మానం అనంతరమే అభివృద్ధి కార్యక్రమాలు రిజర్వాయర్ లాంటి చేపట్టాలని చట్టాలు చెబుతున్న చట్టానికి వ్యతిరేకంగా సర్వేలు చేపడుతున్న అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని గురువారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బల్మూరు మండల కేంద్రంలో డిప్యూటీ తాసిల్దార్ కేశవులుకి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన గ్రామసభ తీర్మానమే కీలకమని గ్రామసభ లేకుండా భూముల సర్వేలు చేయడం సరైనది కాదని ఇప్పటికైనా ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణం చేయాలంటే గ్రామ ప్రజల అభిప్రాయాన్ని సేకరించి గ్రామసభ తీర్మానం అనంతరం ప్రాజెక్టు పనులు చేపట్టాలని వారు అన్నారు. లేనిచో రైతులతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరిం చారు. బల్మూరు అనంతవరం అంబగిరి గ్రామాలకు సంబంధించిన రైతుల భూములు దాదాపుగా 1500 ఎకరాల భూమి కోల్పోతున్నారని కోల్పోతున్న రైతులు అనుమతి లేకుండానే ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తూ, సర్వేలు చేయడం తగదు అని వెంటనే ఆపాలని ఆరు డిమాండ్ చేశారు. రిజర్వాయర్ కాంట్రాక్టు పొందిన బృందా కన్స్ట్రక్షన్స్ వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బాలయ్య మధు శ్రీను కృష్ణ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్



**చేర్యాల ప్రజాజ్యోతి :**

సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రం కి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన  మాజీ కౌన్సిలర్ పచ్చి మడ్ల సతీష్ గౌడ్  జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితోపాటు  మాజీ వార్డు మెంబర్ సుద్దాల లక్ష్మణ్ బుట్టి బాగయ్య కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కార్యక్రమంలో సిద్దిపేట డిసిసి ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ మండల అధ్యక్షులు కొమ్ము రవి పి ఎ సి ఎస్ ఛైర్మెన్ మేర్గు కృష్ణ, మాజీ కౌన్సిలర్ ముస్త్యాల యాదగిరి  యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందిగ రాకేష్ కృష్ణ అందే నాని బాబు కర్క సంతోష్ భూమని బాలరాజు ఖాతా శీను బండి శ్రీనివాస్ మేడిచెలమి రాకేష్ మార్కెట్ డైరెక్టర్ బండారు కనకయ్య బైరగోని భాను చీపురి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే పరేడు కు ఎంపికైన కల్యాణిని సన్మానించిన ముఖ్యమంత్రి





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి06:**

న్యూఢిల్లీలో 2025 జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్కు నారాయణగూడలోని బాబుజగ్జీవన్ రాం ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన కె. కల్యాణి ఎంపిక అయింది. ఈ సందర్భంగా గురువారం రోజు సీఎం ఛాంబర్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి కళ్యాణిని శాలువా కప్పి సన్మానించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని తెలిపారు. డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న ఆమె గత మూడు నెలల నుంచి సికింద్రాబాద్లో నిర్వహించిన భిన్న క్యాంప్లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ అమ్మాయి మద్దూరు మండల పరిధిలోని చెన్నారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయి కావడం విశేషం నిరుపేద కుటుంబం నుంచి ఢిల్లీ వరకు వెళ్లి పేరు తెచ్చుకోవడం ఎంతో మంచిదని మద్దూరు మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మక్తల్ సిఐగా రామ్ లాల్ రాథోడ్ బాధ్యతలు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 06 (ప్రజా జ్యోతి):



గురువారం మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రామ్ లాల్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. మక్తల్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన సీఐ రామ్ లాల్ రాథోడ్ 2023 సంవత్సరంలో ఆరు నెలల పాటు మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించారు. ఆ తర్వాత నారాయణ పేటకు ఎస్బిసిఐగా బదిలీపై వెళ్లారు. అయితే గురువారం నారాయణపేట ఎస్.బి సిఐగా విధులు నిర్వహిస్తున్నటు వంటి సీఐ రామ్ లాల్ రాథోడ్ మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రావడం జరిగింది. దీంతో గురువారం ఆయన సిఐ కార్యాలయంలో మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం మక్తల్ సిఐ రామ్ లాల్ గారు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రజలకు అందు బాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షిస్తూ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటమని తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని సిఐ తెలిపారు.

## భూనీడు గ్రామంలో ఎస్బిఐ బ్యాంక్ ప్రారంభం

-సంతోషం వ్యక్తం చేస్తున్న కొత్తపల్లి మండల రైతులు,ప్రజలు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి06:

నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం భూనీడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్బిఐ బ్యాంకును గురువారం కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి కోట్ల మహేందర్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల పరిధిలోని ప్రజలు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమ లో వెంకట్రాములు, దేవదాసు, వెంకట్ రెడ్డి, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయం వేదికగా మక్తల్ విద్యార్థులు.

- భరత నాట్య నృత్య ప్రదర్శనలి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 06 (ప్రజా జ్యోతి):



ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ గురు రాఘవేంద్రస్వామి మఠం మంత్రాలయం లో గురు రాఘవేంద్ర స్వామి జన్మదిన ఉత్సవాల్లో సందర్భంగా నిర్వహించిన నృత్య కార్యక్రమంలో మక్తల్ విద్యార్థులు అద్భుత నృత్య ప్రదర్శన ఇచ్చారు. మక్తల్ పట్టణంల అధ్యనృత్యా లయ అకాడమీ ఆధ్వర్యంలో మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల ఆశీస్సులు తీసుకొని ప్రశంసాపత్రం, బహుమతులు అందుకున్నారు. అధ్యనృత్యాలయ అకాడమీ ఆధ్వర్యంలో పవిత్ర గురు రాఘవేంద్ర స్వామి పుణ్య క్షేత్రం లో ఇతిహాసాలకు సంబంధించిన భరత నాట్యప్రదర్శన ఇవ్వడం సంతోషకరమన్నారు.కార్యక్రమంలో గురువు హారతి జోషి విద్యార్థినిలు సాయి సప్తశ్రీ ,బృంద, ఆరాధ్య, ప్రవస్య, ప్రసన్న, హాసిని, అక్షిత, క్రితి, మనశ్విని, దత్తు, ప్రణవి తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహాలను గుర్తించేందుకు రంగంలోకి స్నిపర్ డాగ్స్ ప్రత్యేక హెలికాప్టర్లలో

- కేరళ నుండి స్నిపర్స్ డాగ్స్ ను రప్పించిన అధికారులు

నాగర్ కర్నూల్ మార్చ్ 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



సొరంగం లోపల చిక్కుకున్న వారికి గుర్తించేందుకు ప్రత్యేక హెలికాప్టర్ల లో కేరళ నుంచి టన్నెల్ లోపల మృతదేహాలను గుర్తించేందుకు స్నీపర్ డాగ్స్ మధ్యాహ్నం తెప్పించినట్లు ఉన్నతా ధికారులు పేర్కొన్నారు. గురువారం సహాయక చర్యల్లో భాగంగా సొరంగం లోపలికి ఐఐటి నిపుణుల సహాయంతో టన్నెల్ లోపలికి ఎన్ డి ఆర్ ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ సింగరేణి బృందాలు లోపలకు వెళ్లినట్లు ఉన్నత అధికారులు డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ వెల్లడిం చారు. అదేవిధంగా కన్వేరా బెల్టు పునరుద్ధరణతో సొరంగంలో పనులు వేగవంతం అయ్యాయని నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బదవ సంతోష్ పేర్కొన్నారు. మృతదేహాలను వెలికి తీసే విధంగా 13వ రోజు సొరంగం లోపల నిరంతరాయంగా పనులు కొనసాగుతున్నాయని ఉన్నత అధి కారులు వివరించారు. కాగా ఐఐటి నిపుణులతో పాటు ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి కాలరీస్ తో శుక్రవారం డాగ్స్ ఎలా నున్నట్టు అధికారులు పేర్కొన్నారు.

## అధికారులను ప్రలోభపెట్టి ఖిల్లా ఘనపూర్‌లో అక్రమ రేషన్ బియ్యం దందా

- పక్కా నిఘాతో సిసిఎస్ పోలీసులు సింధు రైస్ మిల్లుపై దాడి
- 24బ్యాగుల రేషన్ బియ్యం పట్టివేత

వనపర్తి ప్రతినిధి , మార్చి 6(ప్రజా జ్యోతి):



ఖిల్లా ఘనపూర్‌లో అక్రమ రేషన్ బియ్యంను సిసిఎస్ పోలీస్ అధి కారులు పట్టుకున్నారు. ఖిల్లా ఘనపూర్ మండలం సోలిపూర్ గ్రామంలో సింధు రైస్ మిల్లు యజమాని జిల్లాలో అక్రమ దందా చేస్తూ.. జిల్లా అధికారులను సంతృప్తి పరుస్తూ తప్పించుకుంటున్నాడు. దీంతో సీసీఎస్ పోలీసులు పక్కా ప్లాన్‌తో బుధవారం రాత్రి 10.30లకు గోపాల్ పేట మండలం బుద్దారం నుంచి బుల్లోరా వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా ఖిల్లా ఘనపూర్ మండలం సోలిపూర్ గ్రామంలో సదరు యజమాని సింధు రైస్ మిల్లుపై సిసిఎస్ పోలీసులు దాడి చేసి పీడీఎస్ బియ్యాన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.దాదాపు 24బ్యాగుల రేషన్ బియ్యం ఉన్నట్లు అధికారులు గుర్తించారు.మిల్లు యజమాని అధికారులను ప్రలోభపెట్టి ఆ అక్రమ బియ్యం బయట దొరికినట్టు చూపి కేసు నుండి తప్పించుకోవాలని చూస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఇది వైరల్ కాకుండా చూసుకొని అధికార పార్టీ నాయకుల అండదండలతో కేసు మాఫీ చేసుకోవాలని చూస్తున్నారని.. ఈ నేపథ్యం లో విజిలెన్స్ అధికారులు స్పందించి అక్రమ రవాణాను అరకట్టి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న యజమానిపై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## టన్నెల్‌లో పరిశీలించిన నేషనల్ డిజాస్టర్ సెక్రటరీ ప్రతాప్ సింగ్





నాగర్ కర్నూల్ మార్చ్ 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

ఎస్.ఎల్.బి.సి టన్నెల్ లో జరుగుచున్న సహాయక చర్యలను పరిశీలించిన మినిస్ట్రీ ఫర్ హెూమ్ అఫైర్స్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సెక్రటరీ కల్నల్ కీర్తి ప్రతాప్ సింగ్ పరిశీలించారు. ఎస్.ఎల్.బి.సి టన్నెల్ లో జరుగుచున్న సహాయక చర్యల 13వ రోజున గురువారం సాయంత్రం కేంద్రం నుండి విచ్చేసిన మినిస్ట్రీ ఫర్ హెూమ్ అఫైర్స్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సెక్రటరీ కల్నల్ కీర్తి ప్రతాప్ సింగ్ పర్యవేక్షించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఆయనకు రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్ టన్నెల్ లో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. టన్నెల్ లోపల 13.650 కిలోమీటర్ల ప్రాంతంలో టన్నెల్ బోర్ మిషన్ పై రాళ్లు, మట్టి పడి దాదాపు 150 మీటర్ల పొడవు ఉన్న టన్నెల్ బోర్ మిషన్ పూర్తిగా ధ్వంసం అయ్యిందని, అందులోనే 8 మంది ఇరుక్కు పోయి ఉన్నట్లు వివరించారు. నీరు రావడం, మట్టి, రాళ్లతో కలిసి పోయిందన్నారు. ప్రస్తుతం టి.బి.యంను కొద్దికొద్దిగా కట్ చేస్తూ ముందుకు కార్మికులను అన్వేషిస్తున్నట్లు వివరించారు. కార్మికులను గుర్తించడానికి కేరళ నుండి క్యాడవర్ డాగ్స్‌లను రప్పించినట్లు వివరించారు. కన్వేయర్ బెల్ట్ సైతం పనిచేయడం ప్రారంభమయ్యింది. మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటికి తీయించే ప్రక్రియ మొదలైతే సహాయక చర్యలు వేగవంతం అవుతుందన్నారు. అనంతరం టన్నెల్ లోపల ఉన్న ప్రస్తుత పరిస్థితులు, కొనసాగుతున్న పనులను స్వయంగా పర్యవేక్షించేందుకు ఎన్.డి ఆర్.ఎఫ్. సిబ్బంది, కేరళ నుంచి వచ్చిన క్యాడవర్ డాగ్ స్క్వాడ్ తో కలిసి సాయంత్రం టన్నెల్ లోకి బయలుదేరి వెళ్లారు. అక్కడ క్యాడవర్ డాగ్ లను ఎక్కడినుంచి తీసుకువెళ్ళాలి, ఏ ప్రాంతంలో చూపించాలి అనే విషయాన్ని పరిశీలించి శుక్రవారం ఉదయాన్నే క్యాడవర్ డాగ్ లను వారి స్క్వాడ్ తో సహా పంపించడం జరుగుతుంది. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, డోగ్ర రెజిమెంట్ కమాన్డెంట్ పరిక్షిత్ మెహ్రా, ఎన్.డి.ఆర్.ఎఫ్ కమాండెంట్ ప్రసన్న, జయప్రకాష్ అసోషియేట్ యం.డి. పంకజ్ గౌర్ తదితరులు ఉన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి సిపిఎం

**– జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధన్ పర్వతాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిఐటియు కార్యాలయంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి శివప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు రాష్ట్ర బడ్జెట్లో ఆర్గ్గారంటీలకు పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయించి ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు ఈనెల 7 నుంచి 31 వరకు ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ప్రజా సమస్యలపై ప్రజలతో సమస్యల పరిష్కారం కోసం ప్రజా కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ప్రజా సమస్యలు ఉంటే సిపిఎం కార్యాలయాన్ని సందర్శించాలని ప్రజలకు పిలిపించారు అచ్చంపేట పట్టణంలో ఉన్న ప్రజా సమస్యలపై ప్రజలతో సమస్యల సాధనకై సర్వేలు నిర్వహించి సమస్యలని అధికారులు దృష్టి తీసుకుపోయి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్ మండల కమిటీ సభ్యురాలు నిర్మల మండల టౌన్ నాయకులు సైదులు నాయకులు శివ ప్రసాద్ రాములు జిల్లా నాయకులు శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోపు అనుమతులు ఇవ్వాలి:స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి06:**




నారాయణపేట జిల్లా పరిశ్రమల శాఖకు దరఖాస్తు చేసుకున్న వారికి నిర్దేశించిన గడువులోపు అనుమతులు ఇవ్వాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన టీజీ ఐ పాస్ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. నెలనెలా క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశపు ఎజెండా లోని వివిధ అంశాల గురించి పరిశ్రమల శాఖ జిఎం భరత్ రెడ్డి అదనపు కలెక్టర్ కు వివరించారు. టీజీ ఐపాస్ కింద గత జనవరి నుంచి ఈ నెల 6 వరకు 19 పరిశ్రమల కై అనుమతుల కోసం సంబంధిత శాఖలలో దరఖాస్తు చేసుకోగా వాటిలో 8 అనుమతులు మంజూరయ్యాయని, మిగతా 11 ప్రాసెస్‌లో ఉన్నాయని జీ.ఎం. తెలిపారు. అలాగే టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, పి హెచ్ సి లకు చెందిన 17 దరఖాస్తుదారులకు సబ్సిడీ మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అయితే అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సమావేశంలో ఆర్టీవో మేఘా గాంధీ, లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్, సబ్ రిజిస్ట్రార్ రామ్ జీ, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రెహమాన్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి అక్బర్ హబీబ్, కార్మిక శాఖ అధికారి మహేష్ కుమార్, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మెర్సీ వసంత, భూగర్భ జల శాఖ సీనియర్ అసిస్టెంట్ చైతన్య కుమార్, అగ్ని మాపక శాఖ అధికారి, మైనింగ్ శాఖ, కమర్షియల్ టాక్స్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయంతో మిడ్జిల్‌లో సంబరాలు

**జడ్చర్ల మార్చి 6 (ప్రజా జ్యోతి)**



మెదక్ నిజామబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి ధన విజయం సాధించడంతో నియోజక వర్గంలోని మిడ్జిల్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు నరేష్ నాయక ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు టపాసులు కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ పక్కాగా గెలుస్తుంది అనడానికి మెదక్ నిజాంబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజిరెడ్డి గెలుపే నిదర్శనం అని అన్నారు బిజెపి పార్టీ అభ్యర్థులకు ఓటు వేసిన పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 15 నెలల గర్వకముందే కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన పై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ను వద్దను కుంటున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో కూడా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ బాగా వేసి రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకోబోతుందని ఇప్పటివరకు రాష్ట్రంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ పాలనను చూసిన ప్రజలు వారి పాలన పట్ల తీవ్ర నిరాశతో ఉన్న తెలంగాణ ప్రజలు బిజెపి వైపు మొగ్గుచూపుతున్నారని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి బాగా వేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి నాయకులు ఎల్లయ్య హుస్సేన్ ఆంజనేయులు శేఖర్ నవీన్ లక్ష్మణ్ సైదులు యాదయ్య అరవింద్‌తో పాటు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు డిజిటల్ లెర్నింగ్ పై అవగాహన పెంచుకోవాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి06:**



విద్యార్థులు డిజిటల్ లెర్నింగ్ పై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం జాజాపూర్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదివే పిల్లలతో డిజిటల్ లేర్నింగ్ పొందిన విద్యార్థుల ప్రెసెంటేషన్ చూసి జిల్లా కలెక్టర్ ప్రశంసించారు.గూగుల్ టూల్స్, ఈమెయిల్, వివిధ యాప్స్ వినియోగంతో స్కూల్ ప్రాజెక్టులు చేయడం చాలా బాగుందని గ్రామీణ విద్యార్థులకు ఇలా డిజిటల్ వినియోగం పట్ల అవగాహన కల్పిస్తున్న డిజిటల్ ఈక్వటీ సంస్థ ఓంకార్, స్థానిక డిగ్రీ కళాశాల సెంటర్ విద్యార్థులను అభినందించారు. అన్ని టాపికల్స్ పై పిల్లలు మంచిగా నేర్చుకున్నారని కలెక్టర్ డీఈవో హెడ్మాస్టర్ స్టూడెంట్స్ ని అభినందించారు.స్ఫూర్తి డిగ్రీ కళాశాల పిల్లలకు పది రోజుల శిక్షణ ఇవ్వడం అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజు ఎస్. ఓ.సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో దిగిన ప్రదేశంలోనే ఇండ్లు నిర్మించుకోవాలి

**–ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం**

**–ఎంపీడీవో విశ్వప్రసాద్**



**తాండూర్ మార్చ్ 6 ప్రజా జ్యోతి :**

తాండూర్ నియోజకవర్గంలోనే పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన చెన్గేష్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు చేపట్టేందుకు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు రంగం పల్లి వెంకటేష్, శ్రీశైలం గౌడ్, రాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బంటు ఆశప్ప, పంచాయతీ కార్యదర్శి వీరప్పలకు సూచించారు. గురువారం రోజు తాండూరు మండల పరిషత్ కార్యాలయం లోని ఎంపీడీఓ ఛాంబర్‌లో ఇందిరమ్మ కమిటీ సభ్యుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకంగా ఎంపిక చేసిన గ్రామం లో 144 మంది లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు చేపట్టెందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధి దారులకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు తగిన సమాచారం అందజేస్తామని చెప్పారు.

## నడిరోడ్డు పై మురుగునీటి నిలువ

**–అంగన్వాడి చిన్నారులకు ఇబ్బందులు**



**తాండూర్ మార్చి 6 ప్రజా జ్యోతి:**

తాండూరు మండలం చింతామణి పట్నం గ్రామంలోని అంగన్వాడి కేంద్రానికి వెళ్లే రోడ్డులో మురుగునీటి నిల్వ ఉండడంతో చిన్నారుల తో పాటు పరిసర ఇండ్ల కు చెందిన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. నడిరోడ్డు పైన మురుగునీటి నిల్వ ఉండడంతో మురుగునీటిపై ఉన్న దోమలు ఇళ్లలోకి వెళ్లి రాత్రి వేళలో నిద్ర లేకుండా చేస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల వలన విషయ జ్వరాలు వస్తాయనే భయంతో దిన దిన గండంగా గడుపుతున్న మన్నారు. మురుగునీటి నిలువను తొలగించేందుకు ఎవరు కూడా పట్టించుకోకపోవడంతో దారిలోనే నిలిచిపోయి దుర్వాసన వేద జల్లుతుంది అన్నారు. ఇంత జరిగిన కూడ ఎవ్వరికి చెప్పుకోవాలో కూడా తెలియని పరిస్థితి నెలకొందని చెప్తున్నారు. అదే దారిన వెళ్లే పాఠశాల విద్యార్థులు అంగన్వాడి చిన్నారులు సైతం ఇబ్బందితో వెళుతున్నారు. ఇండ్ల మధ్యన మురుగునీరు నిలిచిపోయి ఇంత సమస్య ఉన్నా కూడా సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టకుండా పంట పొలాలకు వెళ్ళే దారిలో సిసి రోడ్డు నిర్మాణం చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

## పంట పొలాల వరకు సిసి రోడ్డు నిర్మాణం



**తాండూర్ మార్చి 6 ప్రజా జ్యోతి :**

తాండూరు మండలం చింతామణి పట్నం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులు ఐదు లక్షలతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణం పనులు స్థానిక గ్రామపంచాయతీ నుండి పంట పొలాల వరకు సిసి రోడ్డు నిర్మాణం పనులు గురువారం రోజు చేపట్టారు. గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణంలో భాగంగా సిసి రోడ్డు పనులు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు చెప్పారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం దశలవారీగా గ్రామంలోని అంతర్గత రోడ్లు, డ్రైనేజీ కలువల నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు.

## వివాహ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



**తాండూర్ మార్చి 6 ప్రజా జ్యోతి :**

ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా చేవెళ్ళ మండలం అంతారం గ్రామ శివారులో గల సిటీ గేట్ అడ్వాంటీర్ గార్డెన్‌లో తాండూర్ మండలం కోట బాస్పల్లి గ్రామానికి చెందిన సిరిగిరిగిపేట్ వీరేందర్ రెడ్డి సోదరుడి కుమారుడు అవినాష్ రెడ్డి, శృతి నూతన దంపతుల వివాహ వేడుకలతో పాటు తాండూరు పట్టణంలో జరిగిన పలు వివాహ వేడుకలలో తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పలువురు నాయకులుతో పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం నూతన వధూవరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ వేడుకలలో వీరేందర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, స్వరూప రెడ్డి, రాజేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, బంధువులు అభిమానులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## తాండూరు డిఎల్పిఓగా బాధ్యతలు చేపట్టిన రతన్ సింగ్

**తాండూర్ మార్చి 6 ప్రజా జ్యోతి:**



తాండూరు సబ్ డివిజన్ పంచాయతీరాజ్ (డిఎల్పి ఓ) అధికారి శంకర్ నాయక్ బదిలీపై వెళ్లడంతో ఆ స్థానం ఖాళీగా ఏర్పడింది. దీంతో పెద్దేముల్ మండల ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న రతన్ సింగ్ కు తాండూరు డిఎల్పిఓ గా ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించిందని చెప్పారు. దీంతో పెద్దేముల్ ఎంపిఓతో పాటు అదన బాధ్యతలు తీసుకున్నానని చెప్పారు. దీంతో తాండూర్ మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు డి ఎల్ పి ఓ గా అదనపు బాధ్యతలు తీసుకున్న రథర్ సింగ్ ను సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు.

# పీపుల్స్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా అందరు సద్వినియోగం చేసుకోవాలి

**-గ్లోబల్ యువతరం ఫౌండేషన్ ప్రతినిధులు**

**తాండూర్ మార్చి 6 ప్రజా జ్యోతి :**

వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం పీపుల్స్ డిగ్రీ కళాశాలలో గ్లోబల్ విజన్ , యూత్ఫుల్ మిషన్ , గ్లోబల్ యువతరం ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 12న నిర్వహించే జాబ్ మేళాకు అభ్యర్థులు 10 వ తరగతి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతోపాటు ఆధార్ కార్డు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పీపుల్స్ డిగ్రీ కళాశాలలో జరిగే మెగా జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు. శ్రీ జాబ్ రోల్స్,ఫైనాన్షియల్ అనలిస్ట్, యూ.ఎస్. ఐటీ రిక్రూటర్, బ్యాంకింగ్,సేల్స్ నాన్- వాయిస్ ,మార్కెటింగ్ లలో అర్హతలను బట్టి ఎంపిక చేసే ప్రక్రియ ఉంటుంద న్నారు.ఎంపిక చేయబడిన అభ్యర్థులకు రూ 15 వేల నుండి రూ 35 వేల వరకు నెలసరి వేతనం చెల్లి




స్తారన్నారు.కాపీస్టన్ సర్వీసెస్ లిమిటెడ్ ఐఐఎఫ్ఎల్, హెచ్ఆర్ హెచ్,హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు జెనపాక్ట్,ఎం ముతూట్ ముతూట్ ఫైనాన్స్,జీనియస్ వంటి ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. మరిన్ని వివరాల కోసం సెల్ నెంబర్ 9652100321, 8465970580లకు సంప్రదించాలని కోరారు.

# గొర్రెలను అపహరించుకు పోయిన దొంగలు సిసి కెమెరాకు చిక్కిన వాహనం

**-బొలెరో వాహనాన్ని గుర్తించే పనిలో కరన్ కోట్ పోలీసులు**

**తాండూర్ మార్చి 6 ప్రజా జ్యోతి :**

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గౌతాపూర్ గ్రామంలో అర్ధరాత్రి 12 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఆరు గొర్రెలను అపహరించుకుపోయినా సంఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బ్లాక్ కలర్ లో ఉన్న స్కార్పియో వాహనం అర్ధరాత్రి వేళ ప్రవేశించి గౌతాపూర్ గ్రామానికి చెందిన జన్నె మల్లికార్జున్ కు చెందిన గొర్రెల షెడ్డులోని ఆరు గొర్రెలను అపహరించుకుని వెళుతున్న వాహనం సీసీ కెమెరాలో రికార్డ్ అయిందని చెప్పారు. సీసీ కెమెరాలో రికార్డు అయినా అటువంటి ఫోటోలను విడుదల చేయడం జరిగిందని కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి చెప్పారు . సీసీ కెమెరాలో రికార్డు అయినా



స్కార్పియో వాహనంతో పాటు అందులో వెళుతున్న వ్యక్తులను గుర్తించేందుకు ప్రత్యేకంగా నిఘా పెట్టామని చెప్పారు.

# శ్రీ వాసవి రెడీమిక్స్ కాంక్రీట్ ప్రారంభోత్సవం జరిపిన ఎనుముల తిరుపతిరెడ్డి





**కొడంగల్ మార్చ్ 06 ప్రజా జ్యోతి న్యూస్ :**

ముఖ్యమంత్రి సోదరుడు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎనుముల తిరుపతిరెడ్డి గురువారం నియోజకవర్గంలో పలు శుభకార్యాల తో పాటు పలు ప్రారంభోత్సవాలలో పాల్గొన్నారు. అంతకు ముందు కోడంగల్ నుండి మహబూబ్నగర్ వెళ్లే దారిలో శ్రీ వాసవి రెడీమిక్స్ కాంక్రీట్ కంపెనీని మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ , కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా తో కలిసి ఎనుముల తిరుపతిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం జరిపారు. అనంతరం కంపెనీ యజమానులు కటకం శివకుమార్ గుప్తా , సోమ రమేష్ కుమార్ గుప్తా , సరాపు శ్రీనివాస్ గుప్తా , హస్తానాబాద్ రాకేష్ గుప్తా , కుంచం నవీన్ గుప్తా లు గజమాల శాలువాతో ఘనంగా సత్కరించి శ్రీ వెంకటేశ్వర స్వామి మెమెంటో ను బహుకరించారు. అనంతరం సత్యనారాయణ స్వామి సేవలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశముఖ, కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా ,నారాయణపేట, వికారాబాద్ జిల్లాల గ్రంథాలయ చైర్మన్లు వార్ల విజయకుమార్, శేరి రాజేష్ రెడ్డి, కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, జాతీయ యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ కృష్ణంరాజు, వివిధ హోదాలు కలిగిన పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, సీనియర్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట స్నాక్స్

**బషీరాబాద్ మార్చి 06ప్రజా జ్యోతి**

బషీరాబాద్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులు హాజరయ్యే పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ మెనూ ప్రకారం ఉడక పెట్టిన పెసర్లు, పల్లీల బెల్లం, చిరుధాన్యాలతో చేసిన మిల్లెట్ బిస్కెట్, ఉడుక పెట్టిన బొబ్బర్లు, ఉల్లిపాయ పకోడీ, ఉడకపెట్టిన శనిగలు రోజుకు ఒకరకం పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు అందించడం జరుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎస్ రవికుమార్, శివప్రసాద్, సతీష్ కుమార్, చంద్రశేఖర్, అంబాదాసు, సులేమాన్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన చెక్కును అందజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు.

**కుల్కచర్ల, మండలం మార్చ్ 6, ప్రజా జ్యోతి**

కేంద్ర ప్రభుత్వ పథకాలు నిరుపేదల పాలిట వరంగా మారుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద రావు అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో ఇటీవలే మరణించిన మండల కేంద్రానికి చెందిన కొమ్ము విష్ణు ఇటీవలే మరణించడంతో కుటుంబానికి ఎస్బిఐ బ్యాంకులో పిఎం జె జె బి వై 430 రూపాయల సంవత్సర స్కీమ్ కట్టినందువల్ల 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పాలసీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన సంవత్సర కింద 430 రూపాయలు కట్టడం వల్ల అకాల మరణం సంభవిస్తే కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఆర్థిక ప్రయోజనం లభిస్తుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ మదన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్




నెంబర్ కాటన్ పల్లి అంజయ్య దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్ చౌహన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మహిపాల్ ముదిరాజ్, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్, తుప్పలు వెంకట రాములు, బూరకొండ అంజయ్య, బాలకృష్ణ, తిరుమలాపూర్ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో "భాజపా" విజయం తథ్యం..

**- ప్రతి కార్యకర్త పార్టీ పటిష్టతకు కృషి చేయాలి..**
**- మండల పార్టీ అధ్యక్షుడు పడిగదాసు.**

**వెల్దుర్తి, (ప్రజా జ్యోతి)మార్చి 6**

ఎ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి దే విజయం అని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పడిగదాసు అన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించిన సందర్భంగా వెల్దుర్తి మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద గురువారం కార్యకర్తలు బాణాసంచా పేల్చి, బిజెపి కార్యకర్తలకు, స్థానికులకు మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీలోనే అందరికీ న్యాయం జరుగుతుందని, భారత ప్రధాని మోడీ నాయకత్వంలో భారతదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఎన్నికలు ఏవైనా బిజెపి విజయ ఖాయమని, ఏ ఎన్నికల వచ్చినా ఇవే ఫలితాలు పునరావృతం అయితాయన్నారు. ఈ ఫలితాలను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బిజెపి జెండా



ఎగరడం ఖాయమని, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంగడిపేట్ శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు చెంది నర్సింలు, శేఖర్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు బాలకిషన్, బీజేవైఎం మండల అధ్యక్షుడు నవీన్ పటేల్, చందు, కెపి గణేష్, విక్రం సింగ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు భాజపాదే తెలంగాణ అభివృద్ధి భాజాభాతోనే సాధ్యం

**-ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు**
**-ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపు చారిత్రాత్మకం**
**-అందోల్ నియోజకవర్గ భాజాపా కన్వీనర్ మఠం చంద్రశేఖర్**

**అందోలు, మార్చ్06 (ప్రజాజ్యోతి):**

తెలంగాణలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు కాలం చెల్లిందని భవిష్యత్తు భాజాపాదేనని ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మనుగడ తెలంగాణలో సాధ్యం కాదని, తెలంగాణ అభివృద్ధి బాజాబాతోనే సాధ్యపడుతుందని అందోల్ నియోజకవర్గ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ పేర్కొన్నారు. తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా తరపున పోటీ చేసిన మల్కా కొమురయ్య, అంజిరెడ్డి లు గెలుపొందిన సందర్భంగా మఠం చంద్రశేఖర్ గురువారం మీడియాతో మాట్లాడుతూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన పార్టీలను తెలంగాణ ప్రజలు త్వరలోనే బొంద పెడతారని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు అందుకు నిదర్శనమని సూచించారు. భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థుల గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల అబద్ధాలతో నిర్మించిన ఈ గారడీ ప్రభుత్వం పేక మేడ లాంటిదని, అది ఏ క్షణమైనా పడిపోవడం ఖాయమని అన్నారు. అమలు సాధ్యం కానీ హామీలు ప్రచారం చేసి అధికారం చెజెక్కించుకున్న కాంగ్రెస్ ఆ హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని అందువల్లే ప్రజలు తిరగబడుతున్నారని, తమ అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారని అందుకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు నిదర్శనంగా భావించవచ్చని అన్నారు.



**- కలిసికట్టుగా పనిచేస్తే స్థానిక ఎన్నికల్లో మంచి ఫలితాలు**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధించిన విజయం స్ఫూర్తితో కార్యకర్తలు, నాయకులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేక చతికిల పడిందని అందువల్ల ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందని అన్నారు. స్థానిక సంస్థల్లో ఓటమి తప్పదని నెపంతో ఈ ప్రభుత్వం స్థానిక సంస్థల నిర్వహణకు సంసిద్ధత చూపడం లేదని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బిజెపి పార్టీ మంచి ఫలితాలు సాధిస్తుందని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఘోర పరాభవం తప్పదని జ్యోతిష్యం చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందోలు నియోజకవర్గ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో అత్యధిక స్థానాలు గెలుచుకోవడానికి క్షేత్ర స్థాయిలో కార్యకర్తలంతా కలిసికట్టుగా పని చేసి మంచి ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**టేక్మాల్ (ప్రజాజ్యోతి):**

ప్రాథమిక పాఠశాల బొడ్మట్‌పల్లి నందు స్వయం పాలన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనిలో హెడ్ మాస్టర్‌గా నవీన్ కుమార్ ఉపాధ్యాయులుగా,లాక్య శ్రీ,క్రైకష , జెస్సిక, జగదీష్, అఖిల్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సాజిద్ పాషా, ఉపాధ్యాయులు రాణి, శేఖర్ ఎ ఎ పీ సి చైర్మన్ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట లో బిజెపి కార్యకర్తల విజయోత్సవ సంబరాలు..

**- బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్..**



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**

రాబోయే రోజుల్లో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని బిజెపి పెద్ద శంకరంపేట మండల అధ్యక్షుడు కోణం విట్టల్ తెలిపారుఅదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు విజయం సాధించిన నేపథ్యం లో గురువారం పెద్ద శంకరంపేట కేంద్రం లో అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా బాణాసించాలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బిజెపి విజయం సాధిస్తుందని ఆకాంక్షిం చారు.. నేడు ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆయన పేరు ప్రతి ఓటర్ నోట్లో వినిపిస్తుందన్నారు.. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు నాయ కులకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండలం ఓబీసీ సెల్ అధ్యక్షుడు బండల శ్రావణ్ కుమార్ బిజెపి నాయకులు బుగుడాల కృష్ణ ఎర్ర శ్రీహరి.. కొత్తపేట శ్రీశైలం మండల పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గంగమ్మ దేవి నూతన విగ్రహ ప్రతిష్ఠ

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మండల పరిధిలోని కాధ్లూర్ లో నూతనంగా గంగమ్మ గుడి నిర్మించడం జరిగింది. గురువారం రోజున గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ మరియు గజ స్థంభం స్థాపన వేద పండితులు మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించారు. విగ్రహ దాతలను ,పలువురిని శాలువాతో సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సుబేదార్ మాన్ కిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుడికి సంభందించిన ఎలాంటి అభివృద్ధి అయిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో చెపిస్తాము అని ఆయన అన్నారు. సీనియర్ నాయకులు సుధాకర్, మాజీ సర్పంచ్ పాపయ్య, విఠల్ గౌడ్, సర్పని లక్ష్మణ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంగి రాజేందర్, ఉపాధ్యక్షులు సత్తయ్య, నిఖిల్, నీలా అశోక్, కొరవటి పాపయ్య, నాయి కోటి హరిప్రసాద్, నాదరి సాయిలు, ఒబలి మల్లేశం, మెడవైన విట్టల్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జనతా ఫ్రిడ్జ్ వినియోగంపై అవగాహన సదస్సు

**– ఆర్ఏడబ్ల్యూఇపి లో భాగంగా సదస్సు నిర్వహించిన సైఫాబాద్ కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు**



**అందోలు, మార్చ్ 06 (ప్రజా జ్యోతి):**

గ్రామీణ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కన్సాన్ పల్లి గ్రామంలో జనతా ఫ్రిడ్జ్ వినియోగంపై సైఫాబాద్ కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు సదస్సు నిర్వహించారు. గురువారం గ్రామంలోని చర్చి వద్ద నిర్వహించిన సదస్సులో సైఫాబాద్ కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు జనతా ఫ్రిడ్జ్ వినియోగం గురించి ప్రయోగాత్మకంగా వివరించి చెప్పారు. జనతా ఫ్రిజ్ వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ జనతా ఫ్రిడ్జ్ రూపకల్పన గురించి గ్రామ ప్రజలకు వివరిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు. జనతా ఫ్రిజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించటంతో పాటు పర్యావరణ హితమైనదని సూచించారు. విద్యార్థులు "జనతా ఫ్రిజ్" మోడల్‌ను ప్రదర్శించి, దీనికి సంబంధించిన విశేషాలను చార్టలతో వివరించారు. ఈ ప్రదర్శన ద్వారా విద్యుత్ లేకుండానే తక్కువ ఖర్చుతో పండ్లు, కూరగాయలు, పాలు తదితరాలు తాజాగా ఎలా ఉంచుకోవచ్చో గ్రామస్తులకు వివరించారు. గ్రామ ప్రజల నుండి ఈ కార్యక్రమానికి మంచి స్పందన లబించింది. చర్చి ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. "జనతా ఫ్రిజ్" పర్యావరణ పరిరక్షణలో కూడిన పరిష్కారమని పేర్కొంటూ, ఈ తరహా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ జనతా ఫ్రిడ్జ్ వాడడం వల్ల కలిగే ఉపయోగాలు ప్రజలు తప్పక తెలుసుకోవాలని గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సైఫాబాద్ కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు.

## విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి )06 గురువారం 2025**

విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో పీఎం విశ్వకర్మ పథకంపై అధికారులు, అమలు కమిటీ సభ్యుల తో ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కుల వృత్తిదారుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి విశ్వ కర్మ పథకం ప్రారంభించారని, టైలరింగ్, బార్బర్, భవన నిర్మాణ ,. ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిర్గాపూర్ పాఠశాలలో ఘనంగా స్వయం పాలన దినోత్సవం

**– విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల విశేషం**
**– విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడమే మా లక్ష్యం**
**– విద్యార్థులే డిఈఓగా ఆర్వాన్, ప్రధానోపాధ్యాయురాలు భవాని, కలెక్టర్ వరుణ్, ఎంఈఓ ఫయజ్, పాఠశాల ఉపాధ్యాయ బృందంగా విద్యార్థులు**



**సిర్గాపూర్ మార్చి 06(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉన్నత అధికారులుగా మారిన వేళ డిఈవోగా ఆర్వాన్ వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ స్వయం పాలనా దినోత్సవం సందర్భంగా విద్యార్థులందరం బాధ్యతలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవడమే మా లక్ష్యమని అన్నారు. అదే విధంగా మా పాఠశాలలో ఉన్నత స్థాయికి ఎదగాలని మా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ అవకాశాన్నిచిన ప్రధానోపాధ్యాయులురెడ్డి, ఉపాధ్యాని ఊధ్యాయులు వెంకన్న, మల్లయ్య, అనిల్, భవాని, రజితకు ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు భేష్ జిల్లాలో విద్యుత్ సరఫరా నిరంతరాయం

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్, పాపన్నపేట (ప్రజాజ్యోతి ) 06**

మెదక్ జిల్లాలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు హర్షనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు గురువారం కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో మిన్పూర్ 220/132 కెవి సబ్ స్టేషన్‌ను విద్యుత్‌శాఖ ఎస్.ఈ. శంకర్ సంబంధిత విద్యుత్ అధికారుల తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో రానున్న వేసవిలో డిమాండ్ కు అణుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారుల కు ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంలో విద్యుత్ సంస్థలు ఎంతో ప్రగతిని సాధిస్తున్నాయని కితాబు పలికారు పాపన్నపేట మండలం మిన్పూర్ 220/132 కె వి సబ్టేషన్ ద్వారా జిల్లాలో 33/11 కె వి, 18 సబ్ స్టేషన్లకు నిరంత రాయంగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ బ్రేకర్లను పరిశీలించారు. సంబంధిత రికార్డుల ను, విద్యుత్ యూనిట్ల వాడకాన్ని చూశారు. వ్యవసాయ రైతుల అబిప్రాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. లో వోల్టేజీ సమస్య లేకుండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సక్ర మంగా ఉండేలా చూడాల న్నారు. గ్రామాల్లో పర్యటించి విద్యుత్ సరఫరా పై స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సానుకూల స్పందనతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది విధుల్లో అలసత్వం వహించ కూడదని సూచించారు. విద్యుత్ సంబంధించిన ఫిర్యాదులు వస్తే తక్షణమే పరిష్కరించాలన్నారు. వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా వెంటనే 1912కు టోల్ ఫ్రీ నెంబర్‌కు విద్యుత్ వినియోగదారులు ఫోన్ చేసే విధంగా ప్రజలకు ఈ నెంబర్ తెలిసే విధంగా ప్రచారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో విద్యుత్ శాఖ డీఈ బాషా, సబ్ డివిజనల్ ఏ.ఈ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బడంపెట్ రాచన్న స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**జహీరాబాద్, మార్చ్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )**

కొహిర్ మండలం బడంపేట గ్రామంలో శ్రీ రాచన్న స్వామి సమేత భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం జాతర మహోత్సవము లో హాజరై స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించన శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజి మార్కెట్ చైర్మన్ లు గుండప్ప, రామకృష్ణ రెడ్డి, మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మోగుడం పల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మెంబర్ రామకృష్ణ బంటు, మాజి ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్, పరమేశ్వర్ పటేల్, యువ నాయకులు మిథున్ రాజ్, దీపక్ అపి, నర్సింలు గ్రామ నాయకులు రఘుపతి రెడ్డి, శ్రీనివాస్, ఏ.రవికుమార్, అజయ్ కుమార్ రాజు, ఆ శివ స్వామి మోహన్, రామకృష్ణ పెంటయ్య, రాజు, నర్సింలు, రచయ్య, ఈరన్న, చంద్రయ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన సుమారు 30 మంది కలిసి యాత్రను ప్రారంబించారు

**ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్**

పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన కుమ్మరి లింగయ్య సుమారు 30 మంది కలిసి వట్ పల్లి మండల కేంద్రంలో గల వెంకటఖాజ దర్గ దర్శనానికి పాదయాత్రగా బయలు దేరి వెళ్ళారు. 30 మంది కార్యకర్తలు మంత్రి దామోదర్ రాజనర్సిహా చిత్రం కలిగిన టీ షర్టులు దరించి గ్రామంలోని బసవేశ్వరుని విగ్రహం వద్ద పూజలు నిర్వహించి యాత్రను ప్రారంబించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని ఓడిఎఫ్ ఫ్యాక్టరీలో ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రామంలోనే నివాసం ఉంటున్నారు. ఇప్పటికే గ్రామంలో రోడ్లు మోరీలు తన స్వంత డబ్బులతో అనేక అభివృద్ధి పనులు చేసానని తెలిపారు.వచ్చే ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా సర్పంచ్ అభ్యర్థి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మండలంలో ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ పాదయాత్రలో కుమ్మరి లింగయ్య పెద్ద గొల్ల సుభాష్ ప్రభు గ్రామంలోని కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల విజయోత్సవ సంబరాలు స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం

**– అధ్యక్షుడు పంతులు హరీష్**

కొల్చారం (ప్రజాజ్యోతి )

భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ గారి అంజిరెడ్డి భారీ విజయానికి మద్దతు చేసిన పట్టభద్రులకు మండల అధ్యక్షుడు పంతులు హరీష్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం మండలంలోని ఏడుపాయల టీ జంక్షన్ వద్ద పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పంతులు హరీష్ మాట్లాడుతూ ఈ విజయం తెలంగాణ ప్రజలకు సంబంధించిందని భారతీయ జనతా పార్టీకి తెలంగాణ ప్రజలకు పేగు బంధం ఉందని అలాగే కాంగ్రెస్ పార్టీ యొక్క సంవత్సరంనర పాలనలో చేసిన అన్యాయానికి వ్యతిరేకంగా న్యాయమైన తీర్పు ఇచ్చారనిపేర్కొన్నారు.అలాగే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అలాగే రైతులకు జేస్తున్న ఇబ్బందులను , నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని చేసిన మోసాని, అలాగే నిరుద్యోగుల కడుపు



కొడుతున్న విధానాన్ని ప్రజలకు తెలియజేస్తూ గ్రామాలలో ఎంద గట్టి స్థానిక సంస్థలలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దుర్గయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ శేఖర్ యాదవ్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు పల్లె రవికాంత్,సంతోష్, రవిగౌడ్,వివిధ గ్రామాలకు చెందిన సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి

**– క్షేత్ర స్థాయిలో ఇబ్బంది లేకుండా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలి**

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి-06

ఈ వేసవిలో నీటి సరఫరాలో అంతరాయం లేకుండా, క్షేత్ర స్థాయిలో సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ హాలులో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై అదనపు కలెక్టర్ నగేష్, జడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ఎస్సీ ట్రాన్స్కో శంకర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్ర కుమార్, శివ దయాల్ మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రెటరీలు, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ, మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో తాగునీటి సంబంధించి గ్రామస్థాయి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని గ్రామాల్లో, మండలాల్లో ,మున్సి పాలిటీల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా అధికారుల చర్యలు చేపట్టాల న్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగలన్నారు. త్రాగునీటి పంపిణీలో సమస్యలు ఏర్పడితే ప్రత్యామ్నాయ చర్యలు ద్వారా నీటిని సరఫరా చేసేందుకు నిర్దిష్టమైన కార్యాచరణ రూపొందించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరిగి గృహిణులను అడిగి నీటి సరఫరా గురించి అడిగి వేసవిని దృష్టిలో పెట్టుకొని పక్కా ప్రణాళికతో ఉండాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఎక్కడైనా పైప్ లైన్ పాడైతే సంబంధిత శాఖ అధికారులతో పనులు చేయించాలని పేర్కొన్నా రు. ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రెటరీలు గ్రామాల్లో ప్రతినిత్యం పర్యటించాలని, ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసు కోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో వేసవిలో నీటి సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం




చేయాలని, క్లోరినేషన్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టడంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ముందుకు సాగాలన్నారు ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చెప్పారు. వాతావరణ అసమతుల్యత వల్ల వర్షాలు పడే అవకాశం ఉంటే టార్ ఫైన్ సీట్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు చేసే కూలీలకు పనిచేసే దగ్గర త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లా ఆస్పత్రులలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని మందులు అందుబాటు ఉంచుకోవడంతోపాటు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకుని సన్ స్ట్రోక్ సోకిన వారిని ప్రాథమిక చికిత్సలు ఎలా చేయాలనే దానిపై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వర్కర్స్ కు వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని పని వేళలో మార్పులు చేయాలన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాపై మున్సిపాలిటీలు, గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఏమైనా ఎదుర్కొంటే విద్యుత్ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు, డబ్ల్యూ ఎస్, గ్రామ పంచాయతీ, మిషన్ భగీరథ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ కొనుగోలు అక్రమాలపై ప్రభుత్వం విచారణకు అదేశించాలి

**– వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాలకవర్గం రాజీనామా చేయాలి**

**– బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి**

హుస్నాబాద్, మార్చి 06 (ప్రజా జ్యోతి):



సిసిఐ కొనుగోలు కేంద్రాలలో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సిసిఐ కొనుగోలు కేంద్రంలో జరిగిన అక్రమాలపై వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం ఏమాత్రం నోరువిప్పే పరిస్థితి లేదని రైతులకు మేలు చేస్తాం వారి కష్టాలు తీరుస్తాం అని గొప్పలు చెప్పుకున్న పాలకవర్గం ఎక్కడికి పోయిందని ప్రజల సొమ్ము ను అక్రమంగా జేబులు నింపుకున్న దళారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సీసీఐ కొనుగోలు కేంద్రంలో అక్రమాలలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాత్ర ఉందని అనుమానం వ్యక్తం చేస్తున్నాం అన్నారు. రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనుగోలు కేంద్రంలో జరిగిన అక్రమాలు బయటకు రావాలి అంటే వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాలక వర్గాన్ని రాజీనామా చేయించి ప్రభుత్వం వెంటనే పూర్తి స్థాయిలో విచారణకు అదేశించాలని బిఆర్ఎస్ పార్టీ కోరుతుందన్నారు.

# విజయోత్సవ ర్యాలీ..



అందోలు, మార్చ్08 (ప్రజా జ్యోతి):

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజిరెడ్డి ఘన విజయం సాధించడంతో జోగిపేట పట్టణంలోని పురవీధుల్లో బిజెపి శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పోటాపోటీగా సాగిన పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజిరెడ్డి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి శ్రేణులు జోగిపేట పురవీధులలో గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి 161 పై హనుమాన్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి విజయ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గోపనపల్లి శివశంకర్ మాట్లాడుతూ టీచర్ ఎమ్మెల్సీ సీటుతోపాటు, పట్టభద్రుల ఎమ్మెల్సీ సీటు కూడా భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందని ఆ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ఈరోజు జోగిపేటలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మన ప్రియతమ నేత నరేంద్ర మోడీ పనితీరుతో యావత్తు భారతదేశ ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని తెలంగాణలో కూడా బిజెపి అంచలంచలుగా ఎదుగుతుందని భవిష్యత్తులో తెలంగాణలో అధికారం సాధించేది భారతీయ జనతా పార్టీయేనని అన్నారు. పేటలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో ప్రభాత్, గాజుల అనిల్, ఉలవల వెంకటేశం, అందోల్ మండల అధ్యక్షులు శివ చందర్, భూమయ్య, సుమన్, సుజిత్ కుమార్, గడ్డమీద రాజు, పాపయ్య, వి.రమేష్, మహేందర్, నర్సిములు, చింటు, పి.రమేష్, రవి, సంగమేష్, ఖలీల్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి కందికట్ల రాజు నూతన ఎన్నిక

సిద్దిపేట , మార్చి 6 ( ప్రజా జ్యోతి):



మండల పరిధి నంగునూర్ గ్రామానికి చెందిన కందికట్ల రాజు ఎంఎస్పి నియోజకవర్గ ఎన్నిక అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నివేదిక లో పాటు ఉన్న చరిచేయాలి 9% నుండి 11 శాతం వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు మాదిగ మంత్రివర్గంలో రెండోసారి పదవులను ఇవ్వడం డిమాండ్ చేయడం అలాగే నియోజకవర్గ స్థాయిలో మళ్లీ డబ్బు ప్రదర్శన చేయవలసి అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నాపై నమ్మకం ఉండే ఎంఎస్పీ నియోజకవర్గానికి ఇన్చార్జి ఇచ్చినటువంటి వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నమని తెలియపరిచారు. పార్టీకి ఎల్లవేళ లా వెన్న అంటూ ఉండి పనిచేస్తామని ఆయన వెల్లడించారు.ం

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఎస్ఐ తోట మహేష్

హుస్నాబాద్, మార్చి 06 (ప్రజా జ్యోతి):



హుస్నాబాద్ పట్టణంలోని ఇంటర్మీ డియట్ పరీక్ష కేంద్రాలను గురువారం ఎస్సై తోట మహేష్ సందర్శించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు తీరును పరిశీలించి అక్కడ ఉన్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎలాంటి కాపీయింగ్ లకు పాల్పడకుండా పరీక్షలు చక్కగా రాయాలని విద్యార్థులకు సూచించారు. మంచి మార్కులు సాధించి తల్లి దండ్రులకు పేరు తీసుకురావాలన్నారు.

## ప్రతి గ్రామంలో ఓ యజ్ఞంలా కోటి తలంబ్రాల దీక్ష

**- ప్రతి భక్తునిలో రామనామం ఉప్పొంగి పోతుంది.**
**- రాములోరి కళ్యాణానికి 250కిలోల గోటి తలంబ్రాలు**
**- సిద్ధం చేపిస్తున్న అధ్యక్షులు రామకోటి రామరాజు**



రాయపోల్ మార్చి 6 ప్రజా జ్యోతి

భద్రాచల సీతారాముల కళ్యాణానికి గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్పంతో గ్రామ, గ్రామాన కోటి తలంబ్రాల దీక్షను అద్భుతంగా నిర్వహిస్తుంది సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వారు. ప్రతి భక్తుడు కూడా రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి వాటిని తలంబ్రాలుగా మార్చి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గారికి అక్కడే అందజేస్తున్నారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయినా మేము భక్తితో ఒలిచి అందిస్తున్న మా తలంబ్రాలు భద్రాచల సీతారాముల పాదాల వద్దకు చేరడం మేము చేసుకున్న ఎన్నో జన్మల పుణ్యఫలం అని భక్తులు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు. ఈ సంవత్సరం భద్రాచల సీతారాముల కళ్యాణానికి 250 కిలోల గోటి తలంబ్రాలను అందించాలనే దృఢ సంకల్పంతో మేము నిర్వహిస్తున్న ఈ మహాయజ్ఞంలో ప్రతి భక్తుడు పాల్గొంటున్నారని సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు తెలిపారు. గోటి తలంబ్రాలు కావలసిన వారు రామకోటి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

**-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి**



రాయపోల్ మార్చి 6ప్రజా జ్యోతి

రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పురుషోత్తం సంతోష్ మౌనిక వివాహం రాయపోల్ మండల కేంద్రంలోని జివిఆర్ ఫంక్షన్లో జరిగిన వివాహ వేడుకలకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట అనాజీపూర్ మాజీ సర్పంచ్ రామ చంద్రం గౌడ్ మాదాస్ మురళి గౌడ్ చింతకింది మహేష్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో డిస్ ప్లే సెంటర్ ప్రారంభించిన ఏషియన్ గ్రానిటో ఇండియా

ముషీరాబాద్, మార్చి 06 (ప్రజా జ్యోతి) :

టైల్స్, మార్బుల్స్, క్వార్ట్జ్, బాత్ వేర్ సొల్యూషన్స్ వంటి లగ్జరీ ఉపరితల ఉత్పత్తుల్లో అగ్రగామి సంస్థ ఏషియన్ గ్రానిటో ఇండియా లిమిటెడ్(ఏజీఎల్) హైదరాబాద్లో మెగా డిస్ ప్లే షోరూమ్ ను ప్రారంభించిందని ఏషియన్ గ్రానిటో ఇండియా లిమిటెడ్ చైర్మన్, ఎండీ కమలేష్ పటేల్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సృజనాత్మకత యొక్క ప్రపంచాన్ని ఒకే పైకప్పు కిందకు తెస్తుందన్నారు. టైల్స్, మార్బుల్స్, క్వార్ట్జ్, బాత్వేర్ పరిష్కారాలలో ఎజిఎల్ యొక్క గొప్ప వారసత్వాన్ని ఇది ప్రదర్శిస్తుందన్నారు. ఇది 3,500 చదరపు అడుగుల వైశాల్యంలో విస్తరించి ఉన్న ఇది హైదరాబాద్ లో కంపెనీ యొక్క అతిపెద్ద డిస్ ప్లే షోరూమ్ లలో ఒకటని అన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై, డంపుపై సిద్దిపేట టాస్క్ఫోర్స్ పోలీసుల కొరడా

హుస్నాబాద్, మార్చి 06 (ప్రజా జ్యోతి):



హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరాములపల్లి, నాగారం గ్రామ శివారులో మినీ టిప్పర్స్ నెంబర్ TS02UA-1935, TG02T-1824 లలో మేడబోయిన రాజు తండ్రి వెంకటయ్య నివాసం గోవర్ధనగిరి మండలం అక్కన్నపేట, కేశవేణి రమేష్ తండ్రి నాగయ్య, ఎర్వ శేఖర్ తండ్రి లింగయ్య నివాసం కొత్తపల్లి మండలం తిమ్మాపూర్, ఎల్మతుర్తి గణేష్ తండ్రి కొమురయ్య నివాసం కొత్తపల్లి మండలం తిమ్మాపూర్ నిందితులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, హుస్నాబాద్ పోలీసులు పట్టుకున్నారు. హుస్నాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

అక్రమంగా డంపు చేసిన 30 టన్నుల ఇసుక స్వాధీనం:

హుస్నాబాద్ పట్టణ శివారులో చొప్పరి మల్లేష్ వ్యవసాయ పొలం వద్ద మరుపాక సమ్మయ్య నివాసం సుభాష్ నగర్ హుస్నాబాద్ అతను ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు చేసినాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, హుస్నాబాద్ పోలీసులు వెళ్లి 30 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. హుస్నాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447,8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# విద్యార్థులు చదువుతోపాటు శాస్త్ర విజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 06 (ప్రజా జ్యోతి)



ప్రతి విద్యార్థి చదువుతోపాటు శాస్త్ర విజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రముఖ సైంటిస్ట్ విజయ్ కుమార్ అన్నారు. శ్రీ చైతన్య పాఠశాల కేశవ పురి బ్రాంచ్ లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సైంటిస్ట్ విజయ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక అంశాలు టెక్నాలజీలో వస్తున్న మార్పులపై విద్యార్థులకు కనీస అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో వారికి ఉపయోగపడతాయి అన్నారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల కేశవపురి బ్రాంచ్ విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన అంతరిక్ష నమూనాలు ప్రాజెక్టు నమూనాలను ఆయన పరిశీలించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థులలో దాగి ఉన్న విద్య వైజ్ఞానిక సృజనాత్మక విలువల గురించి సర్ సివి రామన్ జయంతినీ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. విజ్ఞాన శాస్త్రానికి ఆయన అందించిన సేవలు నేటి సమాజంలో విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను గురించి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్, ఆర్ ఐ రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్ జితేందర్, ప్రైమరీ కోఆర్డినేటర్ సోమేశ్వరి, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి భాగ్యలక్ష్మి, డీన్ అలీ అహ్మద్, ప్రైమరీ ఇన్చార్జి కవిత, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ మాలతి, ఏవో శేఖర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# అకౌంటెంట్ నిర్వచనంలో కాస్ట్ అకౌంటెంట్' చేర్చాలని విజ్ఞప్తి

శేరిలింగంపల్లి,మార్చి 06 (ప్రజాజ్యోతి):




ఫిబ్రవరి 13, 2025న ప్రవేశ పెట్టిన ఆదాయపు పన్ను బిల్లును స్వాగతిస్తున్నామని ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ లిపింది. ఇది భారతదేశంలో ఆరు దశాబ్దాల నాటి ప్రత్యక్ష పన్నుల వ్యవస్థను సరళీకృతం చేయడానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా గుర్తిస్తున్నాం. ఈ బిల్లు నిబంధనలు సమీకరించడం, వాడుకలో లేని నిబంధనలు తొలగించి, పారదర్శకమైన చట్టపరమైన వ్యవస్థను నెలకొల్పే దిశగా ఉంది. దీని ద్వారా వివాదాలు తగ్గించడం, స్వచ్ఛంద పన్ను చెల్లింపు మెరుగుపరచడం అనే ప్రభుత్వ సంకల్పం స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. ఇది 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' లక్ష్యాన్ని సాధించడానికి ప్రాథమిక నిర్మాణాత్మక మార్పులు తీసుకురావాలన్న సంకల్పాన్ని తెలియజేస్తుంది. ఈ సందర్భంగా ఐసీఎంఏఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్పర్సన్ సీఎంఏ డాక్టర్ లావణ్య కందూరి మాట్లాడుతూ 2025 ఆదాయ పన్ను బిల్లును స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఇది సులభతర వ్యాపారానికి, పన్ను చెల్లింపుదారులకు అనుకూలమైన పన్ను వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ నిబద్ధతను స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. వికసిత్ భారత్@2047 లక్ష్యాన్ని సాకారం చేసేందుకు అంకితభావంతో కృషి చేస్తున్నామన్నారు. పన్ను విధానం, అనుసరణ, వ్యయ నియంత్రణ, ఆర్థిక, వ్యూహాత్మక ప్రణాళికల వంటి ముఖ్యమైన రంగాల్లో కాస్ట్ అకౌంటెంట్ల నైపుణ్యాన్ని గుర్తించాలన్నారు. ఆదాయ పన్ను బిల్లు 2025లోని సెక్షన్ 515(3)(బీ) ప్రకారం.. 'అకౌంటెంట్' నిర్వచనంలో 'కాస్ట్ అకౌంటెంట్'ను చేర్చాలని లోక్‌సభకు సమగ్రమైన మెమోరాండం సమర్పించామని తెలిపారు. 2013 కంపెనీల చట్టం ప్రకారం అంతర్గత ఆడిటర్లుగా అర్హత పొందామన్నారు. ఇది మా నైపుణ్యాన్ని మరింత రుజువు చేస్తుందని తెలిపారు. ఆదాయపు పన్ను, జీఎస్టీ, ఖాతాలు, బ్యాంకింగ్, ఫైనాన్స్, కాస్ట్ %ఆ% మేనేజ్‌మెంట్ అకౌంటింగ్, ఆడిటింగ్, ఇన్సాల్వెన్సీ, టెక్నాలజీ, స్ట్రాటజిక్ రిస్క్ మేనేజ్‌మెంట్, కార్పొరేట్ చట్టాలు, అంతర్జాతీయ పరీక్షల ప్రమాణాలు మొదలైన అన్ని రంగాలను విస్తృతంగా కవర్ చేసే సీఎంఏ కరికులం ద్వారా మా నిపుణుల పరిజ్ఞానం ద్వారా అకౌంటెంట్ల నిర్వచనంలో చేర్చాలన్న డిమాండ్ మద్దతు ఇస్తుంది. అంతర్జాతీయ పరీక్షా ప్రమాణాలను అనుసరిస్తూ సీఎంఏలు ప్రొఫెషనల్ నైపుణ్యాన్ని పెంపొందించుకుంటారు. కంపెనీల చట్టం 2013 ప్రకారం.. సీఎంఏలు అంతర్గత ఆడిటర్లుగా గుర్తింపు పొందారు. వీరు సూక్ష్మ విశ్లేషణలో నిపుణులు తద్వారా ప్రభుత్వ ఖజానాకు నష్టాన్ని నివారించేందుకు ఆదాయపు పన్ను విభాగంలో పని చేసే ప్రత్యేక సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. ప్రస్తుతం ఆదాయపు పన్ను చట్టంలో టాక్స్ ఆడిట్ అనేది నిజమైన ఆడిట్ కాదు, ఇది ఇప్పటికే ఆడిట్ చేయబడిన ఆర్థిక నివేదికల నుంచి పన్ను సంబంధిత డేటాను సంకలనం చేయడమే. సుప్రీం కోర్టు సివిల్ కేసు 29 (2021) లో పేరా 27 లో పేర్కొన్న ప్రకారం.. సీఎంఏలు సమర్థంగా సంకలనం చేయగల సామర్థ్యం కలిగి ఉంటారు. 2025 ఆదాయపు పన్ను బిల్లు, సెక్షన్ 515(3)(బీ) లోని 'అకౌంటెంట్' నిర్వచనంలో సీఎంఏలను చేర్చాలి. ఈ కార్యక్రమంలో ఐసీఎంఏఐ హైదరాబాద్ చాప్టర్ కార్యదర్శి సీఎంఏ ఖాజా జలాలుద్దీన్, ఐసీఎంఏఐ కేంద్ర మండలి సభ్యులు సీఎంఏ డాక్టర్ కేసీహెచ్ ఏవీఎస్ఎన్ మూర్తి ఉన్నారు.

# వనస్థలిపురంలో ఘనంగా రేమాండ్ ఏ కె ఫ్యాషన్ ప్రారంభోత్సవం

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 06 (ప్రజా జ్యోతి)**



వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీ కోటక్ మహేంద్ర బ్యాంక్ ప్రక్కన నూతనంగా ఏర్పాటుచేసిన రేమాండ్ ఏకే ఫ్యాషన్ షో రూమ్ నుమునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేమాండ్ షోరూం నిర్వాహకులు అమిత్ రెడ్డితో కలిసి గురువారం ఘనంగా ప్రారంభించారు. షో రూమ్ లో జ్యోతి ప్రజ్వలన గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కస్టమర్లను ఆకర్షించేలా నాణ్యత తో కూడిన బ్రాండెడ్ సెలెక్టెడ్ ఐటమ్స్, వివాహ సమయంలో వరుడికి కావలసిన వస్త్రాలు నువనస్థలిపురం పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు నిర్వాహకులు అమిత్ రెడ్డి ఇక్కడ షో రూమ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వినియోగదారులను ఆకట్టుకుంటూ షోరూం దిన దినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు అమిత్ రెడ్డి మాట్లాడుతూ వినియోగ దారులందరికీ నాణ్యతతో కూడిన వస్త్రాలను సరసమైన ధరలకు అందించేందుకు షోరూం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి, సుంకోజు రమేష్ చారి,లింగస్వామి లను షోరూం నిర్వాహకులు అమిత్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# మోత్కూల గూడ హనుమాన్ దేవాలయ నిర్మాణానికి ధ్వజస్తంభం దాత

**– ఈదులపల్లి గ్రామ టిఆర్ఎస్ యువ నాయకులు,(పి ఎ సి ఎస్ ) డైరెక్టర్ ముత్యాల నరసింహులు గౌడ్**

**– ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ధ్వజస్తంభం దాత నరసింహ గౌడ్ ని అభినందించారు**

**నందిగామ, మార్చ్ 06(ప్రజాజ్యోతి)**



రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం,మోత్కూల గూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి ఈదుల పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ యువ నాయకులు,,(పి ఎ సి ఎస్ ) డైరెక్టర్ ముత్యాల నరసింహులు గౌడ్ తమ వంతు మోత్కూల గూడ శ్రీ వీర ఆంజనేయస్వామి ఆలయానికి ధ్వజస్తంభం దాత మన గ్రామాలకి ఎలాంటి సమస్య వచ్చిన నేనున్నానని ప్రజలకు భరోత్సవిస్తూ ముందుకు వెళుతున్న టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని హనుమంతుని కృప అందరి పై ఉండాలని అంటూ తన పూర్వజన్మ సుస్మితంగా భావించారు. ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మోత్కూల గూడ హనుమాన్ ధ్వజస్తంభం దాత నరసింహా గౌడ్ ని ఘనంగా శాలువా తో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి,గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళాపై శాస్త్ర, ఆధ్యాత్మిక సమ్మేళనం నిర్వహించిన మహిళా దక్షత సమితి

**ముషీరాబాద్, మార్చ్ 06 (ప్రజా జ్యోతి) :**



విద్యాసంస్థలు కుంభమేళాపై శాస్త్ర, ఆధ్యాత్మిక సమ్మేళనాన్ని నగరంలోని మహిళా దక్షత సమితి(ఎండిఎస్) నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వక్త, రచయిత్రి అంజు పొద్దార్, ముఖ్య అతిథులుగా హిందీ ఆర్ట్స్ కళాశాల అధ్యక్షుడు షీల్ కుమార్ జైన్, రోగి సహాయత ట్రస్ట్ ట్రస్టీ విమలా బద్రుక హాజరయ్యారు. వారికి ఎండిఎస్ అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్, శారదా గుప్తా, మున్నా జగేటియా సాదర స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ సరోజ్ బజాజ్ మాట్లాడుతూ ఎండిఎస్ విద్యా సంస్థలను పరిచయం చేశారన్నారు. ఇటువంటి సాంస్కృతిక, విద్యా కార్యక్రమాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విమలా బద్రుకా తన ప్రసంగంలో కళాశాలలోని సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉజ్వల భవిష్యత్తు కోసం వారి చదువులపై దృష్టి పెట్టాలని కోరారు. షీల్ కుమార్ జైన్ మహా కుంభమేళాకు హాజరైన తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. ఇది లోతైన ఆధ్యాత్మిక, జీవితాన్ని మార్చే ప్రయాణంగా అభివర్ణించారు.

# వెన్నెముక సమస్యలపై అవగాహన అవసరందహెల్తీ స్పైన్ సీఈఓ నరేష్ కుమార్ పగిడిమర్రి

**– 'హర్ హెల్తీ స్పైన్' స్పైనల్ హెల్త్ క్యాంపెయిన్ ఆవిష్కరణ**

**ముషీరాబాద్, మార్చ్ 06 (ప్రజా జ్యోతి) :**



వెన్నెముక సమస్యల పట్ల మహిళకు అవగాహన అవసరం అని సీఎస్ఎస్ హెచ్, ఎన్స్యూర్ హెల్తీ స్పైన్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు నరేష్ కుమార్ పగిడిమర్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 'హర్ హెల్తీ స్పైన్' ద్వారా అవగాహన కల్పిస్తూ భవిష్యత్ లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవడమే తమ ఉద్దేశమని చెప్పారు. ఎన్స్యూర్ హెల్తీ స్పైన్‌కు చెందిన సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్(సీఎస్ఎస్‌హెచ్) 'హర్ హెల్తీ స్పైన్' పేరిట కొత్త క్యాంపెయిన్ ను గురువారం కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఆవిష్కరించినట్లు తెలిపారు. విరామం లేని పనితో మహిళలు తీవ్రమైన వెన్నెముక సమస్యలతో సతమతం అవుతున్నారని, ఇందులో ముఖ్యంగా పోస్చురల్ డిసార్డర్స్, వివిధ రకాల సమస్యలు పడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వెన్నెముక సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రంలో వివిధ సంస్థల ప్రతినిధులు కిరణ్మయి పెండ్యాల, సంగీతారాణి గుమ్మి, వేదా సంపత్, సుష్మిత సుందర్, మృదుల కోరాడ, స్వప్న ఆరెల్లి పాల్గొన్నారు.

# కూరగాయల సాగు రైతులతో నేడు ముఖాముఖి

**– మండల వ్యవసాయ అధికారి రవినాథ్**

**– మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ముఖాముఖి**



**యాచారం, మార్చి 06 (ప్రజాజ్యోతి):**

కూరగాయల ఆకుకూరలు సాగు చేసే రైతులతో నేడు శుక్రవారం ముఖాముఖి నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రవినాథ్ గురువారం తెలిపారు. తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ శాఖ సౌజన్యంతో చౌదర్పల్లి, మొండిగౌరెల్లి, గడ్డమల్లయ్యగూడా కూరగాయలు, ఆకుకూరలు సాగు చేసే రైతులకు పైలెట్ ప్రాజెక్టు ద్వారా మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఉదయం 10 గంటలకు ముఖాముఖి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కూర గాయలు, ఆకుకూరలు సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియజేయాలన్నారు. కూరగాయలు, ఆకుకూరల తోటల్లో నాణ్యమైన అధిక దిగుబడిని పొందేలా వ్యవసాయ అధికారులు సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రైతులంతా సకాలంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ..!

**– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**నందిగామ, మార్చ్ 06(ప్రజాజ్యోతి):**

నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామానికి చెందిన రంగు రాణి చాకలి మల్లమ్మ తోట నీరజ యాదమ్మ కు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవపేట రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో బాధితులకు చెక్కులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రియాంక, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, మాజీ ఎంపిటీసీ కుమార్ గౌడ్, జ్ఞానేశ్వర్,జంగయ్య,మహిపాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయానికి విరాళం అందజేసిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**–పోచమ్మ దేవాలయానికి 1,01,116 రూపాయల విరాళం**

**ప్రజాజ్యోతి/పటాన్ చెరు**

సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలంలోని నాగారం గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి రూ. 1,01,116 విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పోచమ్మ తల్లి కృపతో జిల్లా ప్రజలు ఆనందంగా ఉండాలని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మచ్చుకురి ఆగమయ్య,జిన్నారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజేష్,యాదగిరి,విరేష్ తదితరులు,పాల్గొన్నారు.

## జిన్నారం లో విజయోత్సర్యాలి



పటాన్ చెరు/ప్రజాజ్యోతి

పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కొమురయ్య గెలుపును పురస్కరించుకొని జిన్నారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు విజయోత్సర్యాలి నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యావంతులు, మేధావులు, ఉపాధ్యాయులు, బిజెపి పార్టీ వైపు ఉన్నారని ఈ గెలిచిన రెండు ఎమ్మెల్సీలతో రుజువైందని అన్నారు, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని కాంగ్రెస్ పార్టీ ప్రజలలో విశ్వాసం కోల్పోయిందని, అమలు కానీ ఆరు గ్యారెంటీలను ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ప్రజలను విస్మరించారని అన్నారు,ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు వీరి గెలుపుకు కృషిచేసిన బిజెపి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియ జేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి,సీనియర్ నాయకులు రాజిరెడ్డి,బిక్షపతి, దోమడుగు రమేష్, పూదూరు సుధాకర్, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఏవైనా బిజెపి పార్టీదే గెలుపు

- బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలుపుపై హర్షం వ్యక్తం



చేవెళ్ల మార్చి 06(ప్రజా జ్యోతి):

ఎన్నికలు ఏవైనా బిజెపి పార్టీదే గెలుపు అని చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. కరీంనగర్ నిజాంబాద్ అదిలాబాద్ మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ విజయాన్ని కైవసం చేసుకున్న బిజెపి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి అంజిరెడ్డి, ఉమ్మడి మెదక్ నిజాంబాద్ అదిలాబాద్ కరీంనగర్ ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ నియోజక వర్గంలో ఘనవిజయం సాధించిన శ్రీ మల్కా కొమురయ్యలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీజేపీ ప్రభంజనం కొనసాగుతున్నదన్నారు.ఎన్నికలు ఏవైనా ప్రజలు బీజేపీకి పట్టం కట్టి, ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపరు స్తున్నారని తెలిపారు. తాజాగా వెలువడిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమురయ్య, అంజిరెడ్డి గెలుపుతో ప్రజలు బీజేపీ వైపు ఉన్నారని మరోసారి నిరూపిత మైందన్నారు. ఇదే ఒరవడి రాబోయే రోజుల్లోనూ కొనసాగుతుందని అనంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీజేపీ పార్టీ మెజార్టీ స్థానాల్లో గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బిజెపికి సదా అండగా నిలిచిన తెలంగాణ పట్టభద్రులు ఉపాధ్యాయ కుటుంబాలకు నిత్యం శ్రమించిన పార్టీ కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## సర్వే సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య

- ప్రజా సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో సర్వే

యాచారం, మార్చి 06 (ప్రజాజ్యోతి):

సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య ఆధ్వర్యంలో ధర్మన్న గూడలో నెలకొన్న ప్రజా సమస్యలపై ఇంటింటా సిపిఎం పార్టీ సర్వే నిర్వహించారు. సర్వేలో అనేక అంశాలు సర్వే దృష్టికి వచ్చాయని అన్నారు. గ్రామంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కృష్ణ వాటర్ రావడం లేదని జనాభా ప్రాతిపదికన అధికారులు నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వంటగ్యాస్ గ్యాస్ సబ్సిడీ రావడం లేదని పూర్తిస్థాయి లో రైతు రుణమాఫీ జరగలేదన్నారు. గత ప్రభుత్వంలో ధరణి ద్వారా అనేక మంది రైతుల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంలా



ఉన్నాయన్నారు. పేద ప్రజలందరో రేషన్ కార్డులు పింఛన్లు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇతర అవసరాలతో ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. పింఛన్లు, ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇతర ప్రజా సమస్యల విషయంలో నేడు ఉదయం 8 గంటలకు గ్రామపంచాయతీ వద్ద దరఖాస్తులు చేసుకోవాలని ప్రజల్ని కోరారు. సర్వేలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రావి నారాయణరెడ్డి కాలనీలో తల్లి కూతుళ్లు అదృశ్యం

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి06(ప్రజా జ్యోతి)

పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ రావి నారాయణరెడ్డి కాలనీలో కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గుమ్మడి స్వామి కి 2010 సంవత్సరంలో ఆశ అనే యువతితో వివాహం జరిగింది.వీరికి వైష్ణవి, నికిత ఇద్దరూ సంతానం. కాగా గుమ్మడి ఆశ రావి నారాయణరెడ్డి కాలనీలో కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. బుధవారం రాత్రి 8 గంటల సమయంలో తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఎవరితోనో చాటింగ్ చేస్తూ ఉండడాన్ని ఆమె భర్త స్వామి గమనించాడు,ఆమె దగ్గరకు వెళ్లి ఎవరితో చాటింగ్ చేస్తున్నావు అంటూ ప్రశ్నించగా ఆమె పొంతనలేని సమాధానం చెప్పింది.దీంతో భార్యాభర్తల మధ్య గొడవ తలెత్తింది. గుమ్మడి స్వామి తన భార్య ఆశను, కూతురు నికితను వెంటబెట్టుకొని అంజనాద్రిలో నివసిస్తున్న తన చెల్లెలు రజిత ఇంటికి తీసుకువెళ్లి వాళ్లను అక్కడనే వదిలేసి తిరిగి రావినారాయణ కాలనీ చేరుకున్నాడు.రాత్రి 9:30 సమయంలో గుమ్మడి స్వామి చెల్లెలు రజిత అన్నకు ఫోన్ చేసి ఆశా నికిత తాము రావి నారాయణరెడ్డి కాలనీకి వెళు





_న్నామని చెప్పి వెళ్లిపోయారని చెప్పింది.తన భార్య కూతురు ఎంతసేపటికి తిరిగి ఇంటికి చేరుకోకపోవడంతో పరిసర ప్రాంతాల్లో చుట్టుపక్కల ఇళ్లలో ఆరా తీసిన ఫలితం లేకపోవడంతో హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

## మహిళలు డ్రైవింగ్ నేర్చుకోవడం వల్ల ఉపాధి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు







- డ్రైవింగ్ నేర్చుకోవడం వల్ల మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది
- మహిళ డ్రైవర్లకు మంచి భవిష్యత్తు ఉంది
- డ్రైవింగ్ శిక్షణ నేర్చుకున్న మహిళలకు స్వయం ఉపాధి పథకాల ద్వారా రుణాలు
- మహిళలు క్యాబ్ డ్రైవర్లుగా స్వయం ఉపాధి
- రెండవ విడత మహిళలకు డ్రైవింగ్ శిక్షణను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

సంగారెడ్డి, మార్చ్ 6 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

మహిళలు డ్రైవింగ్ నేర్చుకుంటే వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందు తుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో గురువారం మహిళలకు డ్రైవింగ్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంబి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా, హైదరా బాద్ మెట్రో నగరానికి హైటెక్ సిటీ ప్రాంతానికి దగ్గరగా ఉండటం వల్ల మహిళా డ్రైవర్లకు మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. మహిళలు డ్రైవింగ్ శిక్షణలో నైపుణ్యం సాధించడం వల్ల ప్రతినెల 15 నుండి 20వేల వరకు ఆదాయం పొందే వెసులుబాటు కలుగుతుందన్నారు. డ్రైవింగ్ శిక్షణలో మంచి నైపుణ్యం సాధించాలని మహిళకు సూచించారు మహిళ లు క్యాబ్ డ్రైవర్లుగా ఉంటే అందులో ప్రయాణించే మహిళలకు భద్రత ఉంటుందన్నారు. నైపుణ్యం తమ భర్త, కుమారుడు వాహనం నడిపిస్తే రాదని , ప్రయాణించే మహిళలు స్టీరింగ్ పట్టడం వల్ల మహిళల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది అన్నారు. క్యాబ్ డ్రైవర్లకు డిమాండ్ ఉందన్నారు. సంగారెడ్డి జిల్లా హైదరాబాద్ మెట్రో నగరానికి హైటెక్ సిటీ ప్రాంతానికి దగ్గరగా ఉండటం వల్ల మహిళా క్యాబ్ డ్రైవర్లకు మంచి డిమాండ్ ఉందన్నారు. డ్రైవింగ్ శిక్షణలో నైపుణ్యం సాధించిన వారికి వివిధ క్యాబ్ సర్వీసెస్ సంస్థలతో , ఇతర ప్రైవేట్ సంస్థలు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ లోని పెద్దపెద్ద కార్పొరేట్ సంస్థలతో మాట్లాడి వారికి అందులో ఉపాధి లభించేలా చూస్తామని తెలిపారు. మహిళా క్యాబ్ డ్రైవర్ స్వయం ఉపాధి పొందేలా జిల్లా యంత్రాంగం కృషి చేయనున్నట్లు తెలిపారు. వివిధ స్వయం ఉపాధి పథకాల ద్వారా శిక్షణ పొందిన మహిళ డ్రైవర్లకు ఇప్పించేలా కృషిచేయునట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షలను మహిళలు సద్విని యోగం చేసుకొని తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, పి డి ఆర్ డి ఓ జ్యోతి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,అదనపు డి ఆర్ డి ఓ లు, డిపిఎంలు, ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డి సెంట్రల్ జైలు కంది నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆకస్మికంగా సందర్శన

సంగారెడ్డి, మార్చ్ 6, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారి సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ.బి.రమేష్ గారు సెంట్రల్ జైలు కంది నందు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్స్లు, గదులు, వంట గది, మరియు బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బెరక్లు క్షున్నంగా పరిశీలించి వారికి కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ గారికి తెలియజేసారు. మరియు వారికి ఖైదీలతో వారికి సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయా, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. మరియు ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది ఖైదీల కోసం వన్డే




కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ గారు , జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తా

## - పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

కూకట్ పల్లి, మార్చి 06 (ప్రజా జ్యోతి) : శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ కార్యాలయం ను కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యయ అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ నూతన కార్యలయం ను ప్రారంభించు కోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కార్యాలయంలో కాలనీ సమస్యలు పరిష్కరించుకోవడానికి, చిన్న సమా వేశాలు ఏర్పాటు చేసుకోవడానికి ఎంతగానో దోహదపడుతుంది అని అన్నారు. అదేవిధంగా హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ సభ్యులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని అన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళల అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని, ఒక ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని



ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. హెచ్ఎంటి శాతవాహన కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ భాగస్వామ్యంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గాంధీ తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి శాతవాహన నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ రత్నప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ బాబు రావు, జనరల్ సెక్రెటరీ యాదిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ సీవీఆర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకట్ రావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ (స్పోర్ట్, కల్చరల్) రమానాథం, శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు చీఫ్ ప్యాటర్న్ రామకోటేశ్వరరావు, మెంబర్లు బాబు రావు, యాదిరెడ్డి, రాజు, హన్మంత రాజు, నాయకులు ప్రసాద్, పోతుల రాజేందర్, దేవేందర్ రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గం ఐఎన్టీయుసీ అధ్యక్షులుగా కర్క నాగరాజు నియామకం

బాలానగర్, మార్చి 06 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ ప్రాంతానికి చెందిన హిందూస్తాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్న కర్క నాగరాజును కూకట్ పల్లి నియోజకవర్గం ఐఎన్.టి.యు.సి అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో నియామక పత్రాన్ని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కర్క నాగరాజు కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, దివంగత మాజీ కార్మిక శాఖ మంత్రి ప్రియ శిష్యుడు పీజేఆర్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్తున్న యువ కార్మిక నేత



కర్కనాగరాజుకు పార్టీ తరపున సహాయ సహకారాలు అందిస్తానని వారు పేర్కొన్నారు. అనంతరం కర్క నాగరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఐ.యన్.టి.యు.సీ కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించిన బండి రమేష్ కు, జాతీయ ఐ.యన్.టి.యు.సీ అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డికి, జాతీయ కార్యదర్శి ఆర్. ప్రకాష్ గౌడ్, మేడ్చల్ జిల్లా ఐ.యన్.టి.యు.సీ అధ్యక్షులు కూన భరత్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని కర్క నాగరాజు తెలిపారు. నియోజకవర్గంలో ఐ.యన్.టి.యు.సీని బలోపేతం చేస్తూ అందరి సహకారంతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు, కార్మికులకు అందేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పెంటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్, ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అనిల్, అరుణ్ కుమార్, హెచ్.ఏ.ఎల్ యూనియన్ నాయకులు సిబ్గతుల్లాహ్, శ్రీకాంత్, వెంకటపతి, అబ్దుల్ షుకూర్, కృష్ణ, నాగార్జున, బాలరాజ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్



చేవెళ్ల మార్చి 06(ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకున్నారు. నెంబర్ ప్లేట్ లేని అసాధారణ నెంబర్ ప్లేట్ ఉపయోగిస్తున్న (20), రాంగ్ రూట్లో ప్రయాణం (09) ట్రిపుల్ రైడింగ్ (03) తదితర నిబంధన లను ఉల్లంఘించిన మొత్తం 32 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ వాహనాలపై ట్రాఫిక్ చలాన్లు విధించి విడిచిపెట్టారు. అయితే, మూడు సార్లు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాన్ని రోడ్లపైకి నడిపితే, వాటిని సీజ్ చేసి సంబంధిత ఆర్టీఓ కార్యాలయానికి పంపిస్తామని పోలీసులు హెచ్చరి ంచారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గౌతంనగర్లో ఓం శాంతి జెండాను ఎగుర వేసిన కార్పొరేటర్ సతీష్ గౌడ్



బాలానగర్, మార్చి 06 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో గీత పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఓం శాంతి జెండాను ఎగుర వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో డివిజన్ పరిధిలోని గీత పాఠశాల లో ఉచితంగా ధ్యానం చేపించబడుతుందని వివేకానంద్ నగర్ ఇన్చార్జి జ్యోతి బెహెన్, బాలానగర్ ఇన్చార్జి మాధవి బెహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, చందు పాల్గొన్నారు.

# పట్నం మహేందర్ రెడ్డి ఆస్పత్రిలో రొమ్ము సెర్వైకల్ కాన్సర్ శిబిరం

చేవెళ్ల మార్చి 06(ప్రజా జ్యోతి): పట్నం మహేందర్ రెడ్డి ఆస్పత్రిలో రొమ్ము సెర్వైకల్ కాన్సర్ శిబిరా న్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపరింటె ండెంట్ రామకృష్ణా రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినో



త్సవం సందర్భంగా శనివారం మార్చి 08 వ తేదీన పట్నం మహేందర్ రెడ్డి ఆస్పత్రిలో ఉచిత రొమ్ము,గర్భాశయ ముఖ ద్వారా (సెర్వైకల్) కాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని సూపరింటెండెంట్ రామ కృష్ణా రెడ్డి గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. అందులో భాగంగా ఉచిత మమ్మో గ్రామ్, పాప్ స్మియర్ టెస్టులు ఉచితంగా చేస్తున్నామని కావున చేవెళ్ల చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ ఈ సదుపాయాన్ని వినియోగించు కోవాలని సూచించారు.

## సీఎం రేవంత్ రెడ్డి పై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

- కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన శేరి సతీష్ రెడ్డి




కూకట్ పల్లి, మార్చి 06 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులను పెడుతున్న వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. గురువారం అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న బిఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి ఫోటోలు మార్ఫింగ్ చేసి వివిధ సోషల్ మాధ్యమాలు ద్వారా సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ అనుచరుడు చాంద్ పాషా అనే వ్యక్తి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సింది గా కెపిహెచ్బి సిఐ రాజశేఖర్ రెడ్డి కి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు శేరి సతీష్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సాధు ప్రతాపరెడ్డి, బి సంజీవ్ రావు, తూము వినయ్ కుమార్, ఓబీసీ సెల్ చైర్మన్ మేకల దేవ సాయం, రవి కొమ్ము, బాబురావు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, గిరినాయుడు, బచ్చుమల్లి తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ధ

## అక్రమ మద్యం విక్రయాలపై పోలీసుల కొరడా

- కిరాణా షాపులపై పోలీసుల దాడి
- 15 మద్యం బాటిళ్లు స్వాదీనం



చేవెళ్ల మార్చి 6 (ప్రజా జ్యోతి ):

కిరాణా షాపుల్లో అక్రమ మద్యం విక్రయిస్తున్న వారిపై చేవెళ్ల పోలీసులు కొరడా ఝులుపించారు.కిరాణా షాపులపై పోలీసులు దాడి చేసి మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్న సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద వార్డులోని పలు షాపులలో మద్యం విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు కిరాణా షాపులలో తనిఖీ చేశారు. చేవెళ్ల ఎస్ఐ శిరీష తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద వార్డులో నాలుగు కిరాణా షాపుల నిర్వాహకురాలు మద్యం విక్రయి స్తునట్లు విశ్వసనీయ సమాచార మేరకు ఆ కిరాణా షాపులో దాడి చేస్తే శ్రీ మల్లికార్జున స్వామి కిరాణా షాపులో 15 మద్యం బాటీళు ్ల స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేసుకున్నామని ఎస్ఐ వెల్లడించారు. అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని కిరాణా షాపుల యజమానులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్అంజయ్య,దివ్య, రవికుమార్ తదితరులు ఉన్నారు.

## ఆమె శ్రమకు విలువేది,,, చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అసెంబ్లీ, పార్లమెంటులో తక్షణమే అమలు చేయాలి

- మహిళల హక్కులకై పోరాటానికి సిద్ధం కావాలి
- మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

సంగారెడ్డి , మార్చ్ 6, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పని ప్రదేశాలలో మహిళలకు రక్షణ కల్పించాలని మహిళల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బీరం మల్లేశం అన్నారు ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక సుందరయ్య భవన్ నుండి ఐబి వరకు నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బీరం మల్లేశం మాట్లాడుతూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న నేటి దేశ పాలకులకు శ్రమన్నా, శ్రమ చేసే మహిళన్నా గౌరవం లేదు. మహిళా హక్కులు మానవ హక్కుల్లో భాగమనే విషయం మర్చిపోతున్నారు. కాదు మర్చిపోయినట్టు నటిస్తున్నారు. ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వం మహిళల హక్కులను హరిస్తుంది. దేశవ్యాప్తంగా మహిళలు, పిల్లలపై లైంగిక దాడులు, హింస బాగా పెరిగి పోయింది. మహిళలకు సమాన హక్కులు, శ్రమకు తగ్గ గుర్తింపు, సమాన పనికి సమాన వేతనం, చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ల అమలు, ఇవేవీ ప్రభుత్వాలకు పట్టడం లేదు. మహిళా కార్మికులు ఇటువంటి ఎన్నో సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉన్నామని ఆయన అన్నారు ప్రభుత్వాలు మారిన మహిళల బతుకులు




మారడం లేదని అన్నారు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి,సాయిలు జిల్లా సహాయ కార్యదర్శి ఎం,యాదగిరి సిఐటియు నాయకురాలు వరలక్ష్మి, వీరమని, రమాదేవి, మంజుల,లక్ష్మి సుజాత, మంగా,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఏ. పి. హెచ్. బి స్థలంలో అక్రమాలు వాచ్మెన్ వసూళ్లు

- అంతా తానే అంటున్న వాచ్మెన్ వెంకటేష్
- వాచ్మెన్ తప్పించి వెంకటేష్ పెత్తనం

కుత్బుల్లాపూర్ మార్చ్ 6(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐడిపిఎల్ ఏపీహెచ్బీ కాలనీలో ఖాళీ స్థలాలు కన్నేసిన ఔట్సోర్సింగ్ ఉద్యోగి వెంకటేష్ గతంలో ఖాళీ స్థలంలో ఎగ్జిబిషన్ సర్కస్ మరియు ఖాళీ స్థలంలో బస్సు పార్కింగ్లో ఇప్పుడు ఇసుక పైన దోపిడీ వాచ్మెన్ కాపాల పెట్టాల్సిన. అధికారులు. వేరే ఇంకొక చోటికి మార్చి వెంకటేష్ వసూళ్లకు పాల్పడుతున్నాడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గతంలో ఉన్న అధికారి హస్తం కూడా ఉన్నట్లు తెలుస్తుంది. నెలసరి ఎన్కే పైన మామూలు వసూలు చేయడం వెంకటేష్ 60 వేల నుంచి 80 వేల రూపాయలు తీసుకుంటున్నారు సమాచారం ఈ యొక్క స్థలాన్ని ఏపీహెచ్బి హౌసింగ్ బోర్డ్ సొసైటీ ఫ్లీజ్ ఏమైనా ఇచ్చారా ఇస్తలాన్ని గత కొద్ది సంవత్సరాల నుంచి దోపిడీదారులు



తయారవుతున్న ఏపీ హౌసింగ్ బోర్డ్ సొసైటీ అధికారులు వాచ్మెన్ తీసివేయడం ఔట్సోర్సింగ్ వెంకటేష్ తానే అని మొత్తంగా ఇతని కళ్ళు సైగలలోనే నడుస్తున్నాది . ఔట్సోర్సింగ్ ఉద్యోగి వెంకటేష్ పైనా ని ఘ పెట్టాల్సిన ఎంతైనా అవసరం ఉంది..

## మాదిగ దండోరా మహా ప్రదర్శనను జయప్రదం చేయండి

- ముఖ్యఅతిథిగా పాల్గొననున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి మాదిగ

చేవెళ్ల మార్చి 06(ప్రజా జ్యోతి):



మార్చి 11న చేవెళ్లలో జరిగే రంగారెడ్డి జిల్లా మాదిగ దండోరా మహాప్రదర్శనను విజయవంతం చేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి మాదిగ అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల అత్యవసర సమావేశాన్ని మండల అధ్యక్షుడు ఊరంట ప్రవీణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన చేవెళ్లలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ మద్దిలేటి మాదిగ, గట్టు గళ్ళ ప్రశాంత్ మాదిగ, ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసరం శంకర్రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కాడిగళ్ల ప్రవీణ్, జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాని భాను ప్రసాద్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోతున్న ఎస్సీ వర్గీకరణ చట్టంలో అన్ని కులాలకు రిజర్వేషన్లు కేటాయింపులు శాస్త్రీయంగా జరిగేలా చూడాలన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏక సభ్య కమిషన్ సమర్పించిన నివేదికలో లోప భూయిష్టంగా ఉందని అన్నారు. వివిధ కులాలకు గ్రూపులలో చేర్చే అంశం గ్రూపులకు రిజర్వేషన్లు కేటాయించే విషయంలో నిర్దిష్టమైన ప్రామాణిక సూత్రాలను పాటించలేదన్నారు. అందువల్ల ఎస్సీ వర్గీకరణ అమలులో ఎస్సీలలో ఉన్న ఏ కులం కూడా సంతృప్తిగా లేదన్నారు. గ్రూప్ 1 లో ఉన్న మన్నె, పంబాల కులాలను గ్రూప్ 3 లోకి చేర్చాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 2 లో ఉన్న మాదిగలకు న్యాయ బద్ధంగా రిజర్వేషన్లు కేటాయించడంలో కమిషన్ వివక్షతను చూపిస్తుంది అన్నారు. అత్యధికంగా జనాభా గలిగిన మాదిగలకు 9% అన్యాయమని జనాభా ప్రతి పాదికన చూస్తే 12% రావాలని కమిషన్ నియమ నిబంధనలు పాటించిన 11% రిజర్వేషన్ వస్తాయని అన్నారు.మాల కులానికి లాభం చేకూర్చేందుకు కమిషన్ రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయతను హేతుబద్ధంగా పాటించలేదన్నారు. ఇకనైనా లోపాలను పొరపాటున సవరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్తు ఉద్యమ ప్రయాణంలో ముందుకు సాగుదామని తెలియజేశారు. అలాగే మార్చి 11న చేవెళ్లలో జరిగే రంగారెడ్డి జిల్లా మాదిగ దండోరా మహా ప్రదర్శన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల ఉపాధ్యక్షుడు రాజు, ఊరెళ్ళ అధ్యక్షుడు గంగారం నరేష్, దామరగిద్ద అధ్యక్షుడు చందు, ఘనపూర్ అధ్యక్షుడు ఈదులపల్లి రాములు, ఎంకేపల్లి అధ్యక్షుడు మాదిగ ప్రసాద్, గుండాల అధ్యక్షుడు మల్లేష్, కందవాడ అధ్యక్షుడు గిరిగల్ల మహేందర్, అల్లవాడ అధ్యక్షుడు శివంగల్ల విజయకుమార్, అనంత రాములు, బుర్ర రమేష్, చేవెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల అస్థిత్వంకై పోరాడుదాం రంగారెడ్డి జిల్లా మాల సంఘాల జేఏసీ నాయకులు

చేవెళ్ల మార్చ్ 06(ప్రజా జ్యోతి):
మాలల అస్తిత్వం కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని రంగారెడ్డి జిల్లా మాల సంఘాల జేఏసీ నాయకులు అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని రంగారెడ్డి జిల్లా మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మాలలపై జరుగుతున్న కుట్రలను, మాలల ఉనికి, వర్గీకరణ ముసుగులో మాలల పై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ఎస్సీ వర్గీకరణ ముసుగులో మాలలను ద్రోహులుగా, దోషులుగా చిత్రీకరించటం సరి కాదన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ త్యాగాల పోరాటాల ద్వారా వచ్చిన రిజర్వేషన్ల అవకాశాలను అందిపుచ్చుకోవడమే తప్పు చేసినట్లుగా సమాజానికి చెప్పడం దురదృష్టకరమన్నారు. వేల సంవత్సరాలుగా అంటరానితనంతో అల్లాడుతున్న మాలలపై పాటల, రచనల రూపంలో దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా మాలల్లోని మేధావులు, రాజకీయ నాయకులు, ఉద్యమకారులు, విద్యార్థులు మేల్కొని మాలల అస్థిత్వంకై పోరాడాలన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రుల మల్లేష్, మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్, సమతా సైనిక్ దల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాచన్ పల్లి రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు మల్లెపల్లి శ్రీనివాస్, సత్యం, బురాన్ మహేష్, బేగరి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వం కొలువులు కావాలంటే కమలం రావాల్సిందే

**- బిజెపి రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అంతంగారి నర్సింగ్ రావు**

మొయినాబాద్ మార్చి 6( ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఎంతలా పుంజుకుంటుందో, ఎంతగా ప్రజలు బీజేపీ పార్టీని నమ్ముతున్నారో మరొకసారి నిరూపణ జరిగింది, అని బిజెపి రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అంతంగారి నర్సింగ్ రావు అన్నారు. మెదక్ ,కరీంనగర్ ,నిజామాబాద్ మరియు ఆదిలాబాద్ పట్టభద్రులు మరియు ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి ఎన్నికల లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించిన సందర్భంగా ఆ నియోజకవర్గ పట్టభద్రులకు మరియు ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియచేసారు.అదేవిధంగా తెలంగాణలో రాబోవు ఎన్నికలలో విజయం సాధించి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తారనే గట్టి నమ్మకం వారికి ఉందని ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా తెలిపోయింది అని హర్షించారు. తెలంగాణలో విద్యావంతులు మరియు మేధావులంతా బిజెపి వైపే ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నుండి విజయం సాధించిన



ఇద్దరు ఎంఎల్సీలకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

## నికాసైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మరిచిపోయిన స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య

**- మేము కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలమే మాకు ప్రాధాన్యత ఇవ్వండి**

**- ఎత్తు బార్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆవేదన**

మొయినాబాద్ మార్చ్ 06 (ప్రజా జ్యోతి )
మేము కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలమే మాకు ప్రాధాన్యత ఇవ్వండి నికాస్ అయినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను యాది మరచిన స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు సహకరిస్తున్న ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేసిన ఎత్తు బార్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ,మాలని దాసు, అన్నారు గురువారం మొయినాబాద్ మండల కేంద్రం లో విలేకరుల సమావేశంలో ఎత్తుబారుపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేక గూడెం బిక్షపతి గ్రామస్తులు సమక్షంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తీరుపై అసంపూర్తి వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను మర్చిపోయి.. బిఆర్ఎస్ పార్టీ నాయకులకి ఎమ్మెల్యే ప్రాధాన్యత ఇవ్వడం ఏంటి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వక పోవడంలో స్థానిక నాయకుల హస్తం ఈ మేరకుందోనని గ్రామాల్లో చర్చనీ యాంశంగా మారింది కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మల్లా నిలుస్తూ అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు సైతం వారు అనుకున్న ఆర్థిక బలం ఉన్నవారికి స్థానికులు సపోర్ట్ చేస్తున్నారని వాదన బలంగా కొనసాగుతుంది ముఖ్యంగా వర్గ రాజకీయ స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరుత్సాహాగా ఉన్నారు అన్ని వారు ఆవేదన వెల్లడించారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు బిఆర్ఎస్ కార్యకర్తలకి ప్రాధాన్యత అంటగడుతున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామాలలో ప్రభుత్వ నిధుల సైతం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకి ప్రాధాన్యత ఇస్తూ వారిని ప్రోత్సహించడం లో ఆంతర్యం ఏమిటి



అని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలు నిర్లక్ష్యానికి గురవుతున్నారు గ్రామాలలో తన వెంట తిరిగే కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీని నమ్మిన నికాసైన కాంగ్రెస్ కార్యకర్తలను పట్టించకపో పట్టించుకోకపోవడం ఎంతవరకు సబవు అని గ్రామాలలో చర్చ నియాంశంగా మారుతుంది అన్నారు బిఆర్ఎస్ పార్టీ కండువతో కొనసాగుతున్న కార్యకర్తలకే లాభం చేకూరుస్తున్నారు అన్నారు ఎత్తు బార్ పల్లి గ్రామం సాక్ష్యంగా నిలుస్తారు ఇతరుల గ్రామాల పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు అన్నారు ఎమ్మెల్యే కి బిఆర్ఎస్ పార్టీ పట్ల ఎంత మక్కువ ప్రేమ ఉన్నప్పటికీ అసలు సిసలైన కాంగ్రెస్ కార్యకర్తలను పక్కనపెట్టి బిఆర్ఎస్ నాయకులకు వత్తాసు పలకడం లో ఆంతర్యం ఏమిటి ఏమిటో కాంగ్రెస్ కార్యకర్తలు ఇప్పటికి అర్థం చేసుకున్నారని ఇకనైనా తన శైలి మార్చుకొని కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలుకై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగాలని అన్నారు లేనిపక్షంలో ప్రత్యామ్నాయ దారులు ఎంచుకుంటామన్నారు తనకు ఇష్టమైన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి తీసుకువచ్చి సంక్షేమ పథకాలు అమలకు చేసే విధంగా చూడాలి అన్నారు ఈ కార్యక్రమంలో ఎత్తుబారుపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రుద్దారం వెంకటేష్, గౌండ్ల అర్జున్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు చూసిన ఆన్లైన్ మోసం.. మోసపోయిన వ్యక్తి

**- రుణ మంజూరు పేరుతో డబ్బులు నొక్కేసిన వైనం**

**- మోసపోయి పోలీసులను ఆశ్రయించిన బాధితుడు**



యాచారం, మార్చి 06 (ప్రజాజ్యోతి):
ఓ గుర్తు తెలియని వ్యక్తి మరో వ్యక్తిని మభ్యపెట్టి మాయ చేసి మోసం చేసిన ఆన్లైన్ మోసం వెలుగు చూసింది. రుణం మంజూరు య్యిందని చెప్పి ఫోన్ పే స్కానర్ ద్వారా ఆన్లైన్లో డబ్బులు నొక్కేశాడు గుర్తు తెలియని వ్యక్తి. గురువారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గున్గల్ కు చెందిన రామన్న (37) వడ్డెర కులానికి చెందిన వ్యక్తి. అయితే గత నెల 4న రామన్నకు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి రామన్నకు ముద్ర ఫైనాన్స్ ద్వారా రుణం రూ. 5 లక్షలు మంజూరు అయ్యిందని రుణం పొందడానికి గుర్తు తెలియని వ్యక్తి తను పంపే ఫోన్ పే స్కానర్ కి డబ్బులు పంపాలని సూచించాడని పేర్కొన్నారు. దీంతో రామన్న తన అకౌంట్ ద్వారా విడతల వారీగా రూ. 45, 490లను గుర్తుతెలియని వ్యక్తి స్కానర్ కు పంపాడని రామన్న డబ్బులు పంపిన విషయమై వివరాలు తెలుసుకోగా తాను మోసపోయినట్లు తెలుసుకొని పోలీసుల్ని ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. రామన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని స్పష్టం చేశారు.

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**-ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**





గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచు కుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం బిజిన పల్లి మండల పరిధిలోని వసూరామ్ తండాలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేసిందని, రాబోయే రోజులలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాలతో పాటు, గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని అన్నారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు,మిద్దె రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- శంకర్పల్లిలో అనుమతులు లేని మాస్టర్ మైండ్, శ్రీ చైతన్య పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు అండ
- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు ఎర్రవల్లి శ్రీనివాస్



**చేవెళ్ల మార్చి 06(ప్రజా జ్యోతి):**

అనుమతులు లేని పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు ఎర్రవల్లి శ్రీనివాస్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి పట్టణ కేంద్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి అనుమతులు లేకుండా నడుస్తున్న ఈ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గుర్తింపు లేని విద్యాసంస్థలపై అనేక పోరాటాలు నిర్వహిస్తున్న ఇలాంటి విద్యాసంస్థలు నడవడం వెనుక విద్యాశాఖ అధికారుల హస్తం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ... గుర్తింపు లేని విద్యా సంస్థలు అయినా మాస్టర్ మైండ్, శ్రీ చైతన్య పాఠశాలలలో తమ పిల్లలను చేర్పించరాదని భవిష్యత్తులో ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం వస్తే అనేక ఇబ్బందుల పాలు అవుతారన్నారు. కాబట్టి గుర్తింపు లేని విద్యా సంస్థలలో తమ పిల్లలను అడ్మిషన్ చేయరాదని తల్లిదండ్రుల ను కోరారు. అదేవిధంగా శంకర్పల్లి పట్టణంలో గుర్తింపు లేకుండా నడుస్తున్న విద్యా సంస్థలు అయినా మాస్టర్ మైండ్, శ్రీ చైతన్య విద్యాసంస్థలలో బిల్లింగ్ లకు ఫైర్ సేఫ్టీ లేదు, క్వాలిఫైడ్ టీచర్స్ లేరు పిల్లలకు ఆడుకోవడానికి ఆట స్థలం లేవు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్రూంలు కూడా లేవని కాబట్టి వెంటనే మాస్టర్ మైండ్ శ్రీ చైతన్య యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు.

## సీసీ రోడ్డు పనులు పరిశీలించిన కార్పొరేటర్ జగన్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 6(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శివనగర్ లో సమస్యలపై పాదయాత్ర నిర్వహించి అనంతరం జిహెచ్ఎంసి నిధులతో వేసే సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పరిశీలించినారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్లను నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివానగర్ అధ్యక్షులు నాగరాజు, డ్ర్ . విట్టల్, ఆజం, భాస్కర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, అజర్, ధర్మారావు, రాజు, కయ్యం, సంపత్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాలలో ధరల పట్టిక తప్పనిసరి

-ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు రసీదులు ఇవ్వాలి
-జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి

**తాండూర్ మార్చ్ 6 ప్రజా జ్యోతి :**

ఎరువుల (ఫర్టిలైజర్) దుకాణాదారుల ద్వారా ఎరువులు, రసాయన మందులు కొనుగోలు చేసిన రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలను తెలియజేస్తూ (బిల్లు) రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి సూచించారు. గురువారం రోజు తాండూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో తాండూర్ సబ్ డివిజన్ పరిధి లోని తాండూర్, తాండూర్ పట్టణం, యాలాల బషీరాబాద్, పెద్దేముల్ ఫర్టిలైజర్ ఎరువుల దుకాణదారులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రబి, ఖరీఫ్ సీజన్లలో ఎరువులు, రసాయన మందులు కొనుగోలు చేసిన రైతులకు రికార్డు ప్రకారం కొనుగోలు చేసిన రైతులకు ఎరువులు రసాయన మందుల వివరాలను తెలియజేస్తూ ధరల రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల కు లోబడి ఎరువులు, రసాయన మందుల విక్రయాలు చేపట్టాలని



దుకాణ దారులకు సూచించారు. అదేవిదంగా ధరల పట్టిక స్టాక్ వివరాలను తెలిపే బోర్డును రైతులకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఫర్టిలైజర్ దుకాణాలలో గుర్తింపు పొందిన విత్తనాలు కంపెనీ వివరాలతో కూడినటువంటి సమాచారం తప్పనిసరిగా తెలియ పరిచే విధంగా సూచిక బోర్డుపై ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో తాండూర్ ఏడిఏ రుద్ర మూర్తి, వ్యవసాయ అధికారులు కొమురయ్య, పవన్, వనిత, శ్వేత, ఫర్టిలైజర్ ఎరువుల దుకాణాలకు చెందిన నిర్వాహకులు ఉన్నారు.

# తెలంగాణలో దేవుని సంఘము'హెూల్డ్ హెూప్! ప్రచార కార్యక్రమము నిర్వహణ

- 'ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం'ను పురస్కరించు కొనుటకు 30 దేశాలలోని బలహీన వర్గాలకు ఆహారం మరియు రోజువారీ అవసరాలు అందించబడెను

**కుత్బుల్లాపూర్ మార్చ్ 6(ప్రజా జ్యోతి )**

దేవుని సంఘము ప్రపంచ పరిచర్య సంస్థ(జనరల్ చైర్మన్ పాస్టర్ జూ-చియోల్ కిమ్, ఇకపై దేవుని సంఘము అని పిలుస్తారు) ప్రపంచ వ్యాప్తంగా మన పొరుగువారి జీవితానికి ఆశను అందించుటకు ప్రపంచ వ్యాప్తంగా 'హెూల్డ్ హెూప్! ప్రచారకార్యక్రమమును ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం (ఫిబ్రవరి 20) జ్ఞాపకార్థం నిర్వహిం చారు'.'హెూల్డ్ హెూప్!' అనే అర్థాన్ని కలిగి ఉన్న ఈ ప్రచార కార్యక్రమము 5వ తేదీన హైదరాబాద్లో కూడా జరిగింది. దేవుని సంఘం విశ్వాసులు హైదరాబాద్ కమ్యూనిటీ హాల్ను సందర్శించి 25 సెట్ల ఆహారమును పంపిణీ చేశారు. ప్రతిడబ్బాను 3కిలోల బియ్యము, 3 కిలోల కంది పప్పు, 3 కిలోల చక్కెర, 5కిలోల పిండి మరియు 1 లీటరు నూనెతో జాగ్రత్తగానింపారు. ఈ కార్యక్రమానికి దేవుని సంఘం ప్రతినిధులు




మరియు ఎంబిసి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎక్స్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సమాజాన్ని తల్లి ప్రేమతో మెల్కొల్పుతూ పేద ప్రజలకు ఆహార సమాగ్రి ద్వారా పొరుగు వారి పట్ల ఆ ప్రేమను కనబరుస్తున్న వరల్డ్ మిషన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ ఒక అద్భుతమైన సంఘం అని ఆయన పెర్గోన్నారు."విరాళంగా ఇచ్చిన వస్తువులను తార్నక ప్రాంతంలోని 25 మున్సిపాలిటీ సిబ్బందుల కుటుంబాలకు అందజేశారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





- ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 06 (ప్రజా జ్యోతి):**

గ్రామీణ ప్రాంతాల పేదలకు వైద్యం అందించడంలో లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అనిర్వచనీయమైనదని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని క్రిష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలోని రైతు వేదికలో లయన్స్ క్లబ్,కందూరు రామ్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రారంభించారు. కృష్ణ మండలంలోని పరిసర గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది, దాదాపుగా 250 మందికిపైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా120 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది. ఈ సందర్భంగా మఖ్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నేటి సమాజానికి లయన్స్ క్లబ్ లాంటి సంస్థలు ఎంతో అవసరమని తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు కూడా కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇట్టి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు కూడా అందజేస్తున్నారని తెలిపారు. చుట్టూ పక్కల గ్రామ ప్రజలు కందూరు రామ్ రెడ్డి లయన్స్ క్లబ్ కంటి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుకు కృషి చేసిన వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, మక్తల్ మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్,కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ బి.రవికుమార్, నియోజకవర్గ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.